JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 299 18 గురువారం జూన్ 2026 ఎడిటర్ గుంటపల్లి స్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

## ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన మంత్రులు

వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజీ నుండి కరీంనగర్ ఎన్టీఆర్ విగ్రహం వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

విద్యార్థులతో ముచ్చటించిన మంత్రులు..

స్కూల్ ,కాలేజీల సమయానికి అదనంగా బస్సులు నడుపుతున్నారని తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్..

మహా లక్ష్మీ తరువాత పెరిగిన ప్రయాణికుల రద్దీ దృశ్య కొత్త బస్సులు కొనుగోలు చేశామని తెలిపారు..ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఆర్టీసీ బస్సులకు ఉచిత ప్రయాణమే కాదు.. ఆర్టీసీ బస్సులకు యజమానులను చేసిందని తెలిపారు.. ప్రయాణికులతో ప్రేమ పూర్వకంగా మాట్లాడాలని ,వారి అసౌకర్యం కలిగించవద్దని సూచించారు.ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తున్నామని కార్మిక సంఘాల ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయిందని ఎన్నికలు పూర్తికాగానే గెలిచిన సంఘము నాయకులతో అధికారుల కమిటీ లో విలీనం ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు... ఆర్టీసీ కొత్త రూట్లలో బస్సులు నడుపుతున్నారని గత ప్రభుత్వం ఆర్టీసీ నిర్వీర్యం చేయాలని చూసిందని తెలిపారు..పీఆర్సీ ప్రకటించి గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించి ,విలీనం చేస్తుండడం పట్ల ఆర్టీసీ కండక్టర్,



జనసైన్యం సిటి

డ్రైవర్ సంతోషాన్ని వ్యక్తం చేశారు.. విద్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు..గురుకుల పాఠశాలల్లో మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచమని ,అనుభవం ఉన్న అధ్యాపకులతో నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు..ఈ సంవత్సరం ప్రీ ప్రైమరీ పాఠశాలలు ప్రారంభించి ప్రభుత్వ పాఠశాలలో బ్రేక్ ఫాస్ట్ మిల్క్ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు..ప్రయాణికులతో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తుందని ఒక్కో మహిళ నెలకు 2-3 వేల రూపాయలు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు..ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 గ్యాస్ సబ్సిడీ , సన్న బియ్యం,నూతన రేషన్ కార్డులు పంపిణీ, ఉద్యోగ నియామకాలు రైతు భరోసా,రైతు రుణమాఫీ ఎలా ఎన్నో పథకాలు అమలు చేస్తూ దేశంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న పేదల ప్రభుత్వం అని తెలిపారు..

అనంతరం మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం డిసెంబర్ 3 2023 న ప్రజల ఆశీర్వాదం తో అధికారంలోకి వస్తె 7 తారీఖు ప్రభుత్వం ఏర్పడగానే 48 గంటల్లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం..ఆర్టీసీ లో అప్పటి వరకు అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలు పరిష్కారం చేశాం..పెరుగుతున్న ప్రయాణికులకు అనుగుణంగా కొత్త బస్సులు కొనుగోలు చేశాం..కొత్త రూట్లలో బస్సులు నడిపిస్తున్నాం..మహిళలకు ఉచిత ప్రయాణమే కాక దేశంలోనే ఆర్టీసీ బస్సులకు యజమానులను చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ.నష్టాల నుండి ఆపరేషనల్ లాస్ నుండి లాభాల్లోకి వస్తుంది.దేశంలోనే నెంబర్ వన్ ప్రజా రవాణా తెలంగాణ ఆర్టీసీ.10 వేలకు పైగా ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయి. ప్రయాణికులతో మాట్లాడుతుంటే తాము రోజుకు ఉపాధి అవకాశాలు పొందుతూ ఛార్జీలు 200 వరకు ఆదా చేసుకుంటున్నామని తెలిపారు..మహిళల హాస్పిటల్ కి దేవాలయాలకు ఉచితంగా వెళు_న్నారు.ఆటో కార్మికులు మా ఉద్యమకారులు.. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది.జూన్ 21 న నీట్ పరీక్ష రాసే వారికి ఉచిత ప్రయాణం అందించాలని అంబట అధ్యక్షుడు వెంకట్ స్వామి కోరారు .ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి వారికి హాల్ టికెట్ ఉన్నవారికి ఉచిత ప్రయాణం కల్పిస్తాం..ప్రజా పాలన ప్రభుత్వంలో విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు కోసం ముందుకు వెళ్తుంది.

## హరీష్ రావు వైఖరి దయ్యాలు వేదాలు వల్లించినట్టుంది

జనసైన్యం సిటి

స్కాంల పై మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడడం చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్టుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు.ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రులను విమర్శించే హక్కు లేదని బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అన్నీ స్కాంలే అని పచ్చ కామెర్ల రోగికి లోకమంత పచ్చగ కనిపించినట్టు గతంలో స్కాంల అలవాటున్న హరీష్ రావుకు అందరు అలాగే కనిపిస్తున్నారని నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు.పది సంవత్సరాలలో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ విద్యార్థులకు మెస్ చార్జీలు,కాస్మొటిక్ చార్జీలు పెంచాలన్న సోయి లేదు కానీ కష్టపడి పైకొచ్చిన మంత్రులు పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,



సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

అజహరుద్దీన్ శాఖలలో టెండర్లలో స్కాం జరిగిందని ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని నరేందర్ రెడ్డి విమర్శించారు.పేద విద్యార్థుల బాధలు తెలిసిన వాళ్లు కాబట్టే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మెస్ మరియు కాస్మెటిక్ చార్జీలు 40 శాతం పెంచిందని అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.నిజాయితీకి నిలువుటద్దంగా ఉన్న మంత్రి శ్రీధర్ బాబు పై మాజీ ఎమ్మెల్యే పుట్టమధు అనుచిత వ్యాఖ్యలు చేశారని పుట్ట మధు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడితే మంచిదని హితవు పలికారు.ఈ విలేఖరుల సమావేశంలో కరీంనగర్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్,ఆకారపు భాస్కర్ రెడ్డి,మడుపు మోహన్,అంజనీ ప్రసాద్,వరాల నర్సింగం,కాంరెడ్డి రాంరెడ్డి,దండి రవీందర్,నెల్లి నరేష్, షెహన్నా,ఎల్లారెడ్డి,హనీఫ్,ఖలీల్,బషీర్ తదితరులు పాల్గొన్నారు.



**అశ్విన్ కు జన్మదిన శుభాకాంక్షలు**



**పద్మ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు**




**వియాన్స్‌కు జన్మదిన శుభాకాంక్షలు**

# కరీంనగర్ లో నూతన ఎస్సీ కళాశాల హాస్టలను ప్రారంభించాలి




కరీంనగర్ పట్టణంలో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా నూతన ఎస్సీ పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లను తక్షణమే ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (SFI) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ ఎస్సీ సంక్షేమ శాఖ (DD) కార్యాలయంలోని సూపరింటెండెంట్ ఎండీ అజామ్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఉత్తర తెలంగాణకు కరీంనగర్ ప్రధాన విద్యా కేంద్రంగా మారుతోందని, చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల నుండి వేలాది మంది విద్యార్థులు ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. అయితే, తగిన హాస్టల్ వసతులు లేకపోవడం వల్ల పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమై వెనుతిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నడుస్తున్న హాస్టళ్లలో గదులు సరిపోక వందలాది మంది విద్యార్థులు తీవ్ర ఇరుకుగా, నానా ఇబ్బందులు పడుతూ గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ హాస్టళ్లలో సీటు దొరకని ఎస్సీ, పేద విద్యార్థులు ప్రైవేట్ రూమ్‌లు, హాస్టళ్లలో ఉంటూ నెలకు వేల రూపాయల అద్దెలు భరించలేక ఆర్థిక భారం మోస్తున్నారని, కొందరు చదువులను కూడా మధ్యలోనే ఆపేసే పరిస్థితి వస్తోందని పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాలుగా నూతన హాస్టళ్లు ఏర్పాటు చేస్తామని అధికారులు కేవలం మాటలకే పరిమితమయ్యారని, క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు.సమస్య తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, ప్రస్తుతం మూతపడి ఉన్న ప్రీ-మెట్రిక్ హాస్టల్ భవనాలను పోస్ట్-మెట్రిక్ హాస్టళ్లుగా మార్చి రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభం లోపే నూతన కళాశాల హాస్టల్‌ను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ అద్లూరి లక్ష్మణ్ గారు ఇప్పటివరకు సంక్షేమ హాస్టళ్లలోని సమస్యలపై స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా మంత్రి, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నూతన ఎస్సీ హాస్టళ్లను ప్రారంభించకపోతే.. మంత్రి నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, ఇషాక్, సహాయ కార్యదర్శి ఆకాష్, నాయకులు సందేశ్, సాయి, సంజన తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ ప్లాంట్ పెట్టండి...లాభాలు ఆర్జించండి







సహకార సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుంటే పెద్ద ఎత్తున లాభాలు ఆర్జించే అవకాశం ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. 1 మెగావాట్ సామర్థ్యంతో ఏర్పాటు చేసే ఒక్కో సోలార్ ప్లాంట్ ద్వారా ఏటా రూ.50 లక్షల ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునేందుకు నాబార్డు ద్వారా రుణ సౌకర్యం కల్పిస్తామన్నారు. సక్రమంగా ఈఎంఐ చెల్లించే సహకార సంఘాలకు 1 శాతం వడ్డీకే రుణాలు లభిస్తాయన్నారు. ఈరోజు చొప్పదండి పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ తొలుత జన ఔషధి కేంద్రాన్ని సందర్శించారు. జన ఔషధి కేంద్రానికి వస్తున్న ఆదరణపై ఆరా తీశారు. అతి తక్కువ ఖర్చుతో జన ఔషధిలో మందులు అందుబాటులో ఉన్నాయని, వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. అనంతరం చొప్పదండి శివారులో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ సందర్శించారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అయిన ఖర్చు, రుణం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలోని ముఖ్యాంశాలు...

పీఎం కుసుం పథకంలో భాగంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సహకార సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటును ప్రోత్సహిస్తోంది. ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన వ్యయంలో 80 శాతానికిపైగా నాబార్డు రుణ సౌకర్యం కల్పిస్తోంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో తొలిసారి చొప్పదండిలోనే సోలార్ ప్లాంట్ ఏర్పాటు కావడం అభినందనీయం. ఈ ప్లాంట్ ధ్వారా 1 మెగావాట్ కరెంట్ ను ఉత్పత్తి చేయవచ్చు. ఒక్కో యూనిట్ ను 3 రూపాయల చొప్పున విద్యుత్ డిస్కంలు కొనుగోలు చేస్తాయి.

వాస్తవానికి 1 మెగావాట్ ఉత్పత్తి కలిగిన సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అయ్యే మొత్తం ఖర్చు 3 కోట్ల 80 లక్షల రూపాయలు. సహకార సంఘం 40 లక్షలు వెచ్చించాలి. మిగిలిన 3 కోట్ల 40 లక్షల రూపాయలను నాబార్డ్ సంస్థ రుణం రూపంలో ఇస్తోంది. వడ్డీ 4 శాతం. ఒకవేళ సక్రమంగా ఈఎంఐ చెల్లిస్తే 3 శాతం వడ్డీని తిరిగి చెల్లిస్తుంది. అంటే ఒక శాతానికే లోన్ వచ్చినట్లవుతుంది. సోలార్ ప్లాంట్ ద్వారా ఒక్కో సహకార సంఘానికి ఏటా 50 లక్షల ఆదాయం సంపాదించే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఇప్పటి వరకు 5 సోలార్ ప్లాంట్లు మాత్రమే ఏర్పాటయ్యాయి. అందులో కరీంనగర్ లోని చొప్పదండిలో ఏర్పాటైంది కాగా మిగిలినవి పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటయ్యియి. రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘాలు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుని ఆదాయం సమకూర్చుకోవాలి. కేంద్రం అన్ని విధాలా సహకరిస్తుంది. ఒకవేళ ఎవరైనా వ్యక్తిగతంగా పెట్టుకుంటే 9 శాతం వడ్డీతో రుణం లభిస్తుది. సక్రమంగా కడితే 3 శాతం మినహాయాంపు ఉంటుంది. సోలార్ ప్లాంట్ పెట్టుకోవాలంటే 3 ఎకరాల స్థలం అవసరం. తద్వారా 1 మెగావాట్ కరెంట్ ఉత్పత్తి అవుతుంది. ఏటా పెద్ద ఎత్తున ఆదాయం సమకూర్చుకునే అవకాశం ఉంది. భూమి లభ్యత కలిగిన వారు వెంటనే సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలి.

# గులాబీని చూసి గడ్డి పువ్వు ఏడ్వదు



గులాబీని చూసి గడ్డి పువ్వు ఏడ్వదు
కమలాన్ని కని చిట్టి మల్లెలు చింతించవు
జాజి పూల సుగంధానికి లిల్లీలు బెదరవు
మందారాల రంగులు చూసి మల్లె ఏడ్వదు
అందం, ఐశ్వర్యమంటూ ఈర్ష్య అసూయలతో..
మంటల్లో కాలి బూడిదౌతున్నారు నరులు !
సంపన్న దుర్మార్గుల్లో డబ్బు కనిపిస్తుంది
సుగుణాల పేదోడిలో పేదరికం కనిపిస్తుంది
సంపద రాసులతో దుష్కర్మల్ని కప్పేయవచ్చు
బీదోడీ మంచితనాన్ని చులకన చేయవచ్చు
మనుషులంతా మతలబులకు బానిసలు
ధన గ్రహం చుట్టూ తిరిగే ఉపగ్రహాలు !
భగ్న ప్రేమికులకు మిగిలింది ఏమిటీ..
కన్నీటి సముద్రంలో మునిగి అలిసి..
ప్రేమ విఫలమై తనువు చాలిస్తాడు..
చివరికి మనసులో ఆ సుందర రూపం..
చరవాణిలో తన మొబైల్ నెంబర్..
మిగిలిపోయి క్షణక్షణం వేధిస్తాయి !
అప్పుడప్పుడు వచ్చే వర్షాల వలె..
సుదీర్ఘ కష్ట కాలంలో క్షణ సుఖ వర్షాలు
ఎప్పుడు చూసినా బాధల వడగాలులు
కానరావు క్షణమైనా సంతోష చెట్ల నీడలు
కష్టాలను ఇష్టపడితేనే తొలగును బాధలు
ఆనందాలు అప్పుడప్పుడు వచ్చే చుట్టాలు !

మధుపాళీ

# మత కోసం గురు అర్జన్ దేవ్ సాహిబ్ బలిదానం

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

(18 జూన్ "గురు అర్జన్ దేవ్ సాహిబ్ బలిదాన దినం" సందర్భంగా)



సిక్కు సమాజం కోసం తన ప్రాణాలను సహితం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తిగా గురు అర్జన్ దేవ్ చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచి పోయారు. ప్రతి ఏట 16 జూన్ రోజున గురు అర్జన్ దేవ్ సాహిబ్ బలిదాన దినాన్ని భక్తి పూర్వకంగా నిర్వహించుకోవడం, ఆయన్ని స్మరించుకోవడం అనాదిగా ఆచారంగా మారింది. ఈ రోజున సిక్కుల తమ మత గ్రంథాన్ని తొలి పేజీ నుంచి తుది పేజీ వరకు పూర్తిగా చదవడం, తీపి పదార్థాలను పంచడం, ఊరేగింపులు నిర్వహించడం జరుగుతుంది. ఈ రేజును కేవలం విచారకర పశ్చాత్తాప దినంగానే కాకుండా అతను చూపిన బాటలో నేటి తరం నడవాలనే సందేశం కూడా దాగి ఉందని గమనించాలి.

**గురు అర్జన్ దేవ్ సాహిబ్ బలిదాన చరిత్ర:**

మాత భాని గర్భాన 15 ఏప్రిల్ 1563న జన్మించిన గురు అర్జన్ దేవ్ సిక్కుల మతానికి మార్గదర్శకత్వం వహించిన 10 మంది సిక్కు గురువుల్లో ఒకడిగా, తన 18వ ఏటనే ఐదవ సిక్కు గురువుగా గుర్తింపు పొందారు. స్వర్ణ దేవాలయానికి పునాది వేసి, నిర్మాణం చేపట్టిన గురు అర్జన్ దేవ్ తర్వాత హర్మిందర్ సాహిబ్‌లో ప్రతిష్ఠించిన "ఆది గ్రంథం"లో ఆధ్యాత్మిక కవిత్వం, సంగీత రాగాలను సంకలనం చేశారు. తమ ఆదాయంలో 10 శాతం దానం చేయాలంటూ హితబోధ చేశారు. 1605లో నాటి మొగుల్ చక్రవర్తి జహంగీర్ ఈ దేశాన్ని ఇస్లామిక్ సామ్రాజ్యంగా మార్చాలని చేసిన ప్రయత్నాలను వ్యతిరేకించి మత మార్పిడికి వ్యతిరేకంగా పోరాటం చేశారు. ప్రజలో పలుకుబడి, నమ్మకం కలిగిన గురు అర్జన్ దేవ్ చర్యలను అడ్డుకోవడానికి జహంగీర్ 1606లో గురు అర్జన్ దేవ్‌ను బంధించి లాహోర్ జైలులో వేశారు. గురు అర్జన్ దేవ్ పైన జరిగిన హింస ఊహకందనిది. మండుతున్న వేడి ప్లేట్లపై కూర్చోబెట్టడం, శరీరంపై కాలుతున్న ఇసుక పోయడం లాంటి భయానక చర్యలను ఐదు రోజుల పాటు కొనసాగించారు. గురు అర్జన్ దేవ్‌ను రావి నది వద్దకు తీసుకువెళ్లిన తర్వాత తిరిగి ఆయన వెనక్కి రాలేదు, ఎవరికీ కన్పించలేదు.

16 జూన్ 1606న గురు అర్జన్ దేవ్ "రావి నది" సమీపాన చిత్ర హింసలకు గురై అమరత్వం పొందాడని, ఆ రోజున సిక్కుల గుమిగూడి ఊరేగింపులు, ఆరాధన వేడుకలు, శాంతియుత సమావేశాలు నిర్వహిస్తూ ఆయన చూపిన మార్గంలో నడవడం, ఆయన త్యాగాన్ని గుర్తు చేసుకోవడం తరతరాలుగా కొనసాగుతూ వస్తున్నది. మతం పట్ల గురు అర్జన్ దేవ్ సాహిబ్ చూపిన విశ్వాసం, మతం కోసం ప్రాణ త్యాగానికి కూడా వెనకాడకపోవడం, చిత్ర హింసలు పెట్టినా మతం మారడానికి అంగీకరించక పోవడం లాంటి లక్షణాలు నేటి సిక్కు మత పౌర సమాజానికి దారి దీపాలుగా మారాలి, ఆయన త్యాగాల పునాదులపై శాంతియుత సమాజ నిర్మాణం జరగాలని ఆశిద్దాం.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం




**జనసైన్యం సిటి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం శంభూనిగూడెం గ్రామంలో వనజ(20) అనే మహిళకు పురిటి నొప్పులు రావడంతో గుండాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు .ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో సాధారణ కాన్పు చేసిన నర్సు.కాన్పు తర్వాత శిశువు అపస్మారక స్థితిలోకి వెళ్లడం గమనించి ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మరణించిందని తెలిపిన వైద్యులు.కాన్పు అనంతరం తల్లికి తీవ్ర రక్తస్రావం కావడంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి.ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం తమ కుటుంబంలో తీరని శోకాన్ని నింపిందని ఆగ్రహం వ్యక్తం చేసిన బాధిత కుటుంబ సభ్యులు...

# కోతి రాంపూర్ అంగన్వాడి సెంటర్‌లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం



**జనసైన్యం సిటి**

**కోతి రాంపూర్ టు అంగన్వాడి సెంటర్ లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం జరిగినది మరియు 30 నెలలు నిండిన పిల్లలను ఎంతమంది ఉన్నారు వాళ్లను నమోదు చేసుకోవడం జరిగినది పిల్లలందరూ అంగన్వాడీలోనే ఉండాలని ప్రైవేటు వద్దు అంగన్వాడి ముద్దు అని తెలపడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తొమ్మిదో డివిజన్ కార్పొరేటర్ పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య మరియు 39 వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేష్ పాల్గొనడం అయినది వారి చేతుల మీదుగా పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం జరిగినది ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ మెంబర్ సాయికిరణ్ పిల్లల గురించి వివరించి తల్లులకు తెలపడం జరిగినది . సూపర్వైజర్ మేడం అరుణ గారు ప్రీ స్కూల్ కి రావడం వలన జరిగే అభివృద్ధిగురించి తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కేశ్యామల పి సరిత ప్రీస్కూల్ పిల్ల తల్లులు పిల్లలు గర్భిణీలు పాల్గొనడం అయినది.**

# ప్రతి నెల 1వ తేదీన జీతాల చెల్లింపు ఆదేశాలు స్వాగతం

## పులి లక్ష్మయ్య తెలంగాణ రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ చైర్మన్ & అధ్యక్షులు

**జనసైన్యం సిటి**

తెలంగాణ ప్రభుత్వం మరియు పే అండ్ అకౌంట్స్ కార్యాలయం జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం అన్ని వర్గాల ఉద్యోగుల జీతాలు మరియు పారితోషికాలు ప్రతి నెల 1వ తేదీన సకాలంలో చెల్లించేలా ఆదేశాలు జారీ చేయడాన్ని తెలంగాణ రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతిస్తున్నట్లు జేఏసీ చైర్మన్ మరియు అధ్యక్షులు పులి లక్ష్మయ్య తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన సర్క్యులర్‌లో జీతాల బిల్లుల పరిశీలన, ఆడిట్, ఆమోద ప్రక్రియలను నెల చివరి పని దినానికల్లా పూర్తి చేసి, ప్రతి నెల 1వ తేదీన ఉద్యోగుల ఖాతాల్లో జీతాలు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. ఉద్యోగులకు జీతాలు సకాలంలో అందడం వారి కుటుంబాల ఆర్థిక భద్రతకు అత్యంత కీలకమని పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖల్లో పనిచేస్తున్న లక్షాలాది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు నెల తరబడి జీతాల జాప్యాలను ఎదుర్కొంటున్నారని, అధికారులు మరియు ఏజెన్సీల నిర్లక్ష్యం కారణంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు అప్పులు చేసి కుటుంబాలను పోషించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొన్ని సందర్భంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆర్థిక బారం తట్టుకోలేక చనిపోతున్నారు . ఈ క్రమంలో ప్రభ్యుతం జారీ చేసిన ఈ ఆదేశాలు క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలైతే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలకు కొంత ఆర్థిక బారం తగ్గుతుంది.అయితే, జీతాల చెల్లింపులో జాప్యాలకు ప్రధాన కారణంగా మారిన ఏజెన్సీ వ్యవస్థపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలను ఏజెన్సీల ద్వారా కాకుండా IFMIS (Integrated Financial Management and Information System) ద్వారా నేరుగా ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో జీతాల చెల్లింపులో పారదర్శకత పెరగడంతో పాటు జాప్యాలకు పూర్తిగా అడ్డుకట్ట పడుతుందని పేర్కొన్నారు.

అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని శాఖల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పూర్తి వివరాలను IFMISలో నమోదు చేసి, వారి సేవా వివరాలు, వేతనాలు, ESI, PF చెల్లింపుల వివరాలు ప్రభుత్వ పర్యవేక్షణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఉద్యోగుల వేతనాల నుండి ESI, EPF పేరుతో డబ్బులు మినహాయించి సంబంధిత ఖాతాలకు జమ చేయకుండా కోట్ల రూపాయల నిధులను దుర్వినియోగం చేస్తున్న ఏజెన్సీలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ESI, EPF చట్టాలను ఉల్లంఘించే ఏజెన్సీల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు, బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు.జీతాల చెల్లింపులో జాప్యం జరిగినా, ESI-PF చెల్లింపుల్లో నిర్లక్ష్యం జరిగినా సంబంధిత ఏజెన్సీలు, డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులు (DDOs) మరియు బాధ్యులైన అధికారులపై బాధ్యత నిర్ధారించి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని



విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మరియు ఉన్నతాధికారులు జారీ చేసిన ఈ సానుకూల నిర్ణయాన్ని అన్ని శాఖలు కచ్చితంగా అమలు చేసి, రాష్ట్రంలోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ తరఫున కోరుతున్నామని తెలిపారు.

# కాశ్మీర్ గడ్డలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన డిప్యూటీ మేయర్

**జనసైన్యం సిటి**

42వ డివిజన్‌లో కాశ్మీర్ గడ్డ లో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ మరియు మాజీ మేయర్ శ్రీ యాదగిరి సునీల్ రావు గారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.స్థానికఆ ప్రజల సౌకర్యార్థం సుమారు రూ. 32.00 లక్షల నిధులతో ఈ కమ్యూనిటీ హాల్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన, పనుల పురోగతిపై ఆరా తీశారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ.. జరుగుతున్న నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనులను వీలైనంత త్వరగా ముగించి ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు జయప్రదం చేయండి




**జనసైన్యం సిటి**

ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ తెలంగాణ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని AIAWU జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి సంపత్ పిలుపునిచ్చారు.ఈరోజు స్థానిక సంఘ కార్యాలయంలో రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేసిన పోరాటాలను ఉద్యమాల్ని సమీక్షిస్తూ ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్ కాలంలో జరగబోయే పోరాటాల ప్రణాళికల్ని ఈ మహాసభలు చర్చించబోతున్నామని అన్నారు. జూన్ 20 21 22 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మూడు రోజులపాటు ఈ మహాసభలు జరుగుతున్నవి ఈ మహాసభల ప్రారంభంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నాం. ఈ సభకు ముఖ్యఅతిథిగా త్రిపుర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ మాణిక్ సర్కార్ గారు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. అదేవిధంగా తర్వాత రెండోలో జరిగే మహాసభలలో ముఖ్య అతిథులుగా తమ్మినేని వీరభద్రం మాజీ పార్లమెంటు సభ్యులు ,కామ్రేడ్ శివ దాసన్ గారు రాజ్యసభ సభ్యులు, ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ జాతీయ నాయకులు ,కామ్రేడ్ బి వెంకట్ గారు ల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించబోతున్నారు. ఈ మూడు రోజుల పాటు జరిగే మహాసభలలో యూనియన్ గవర్నమెంట్ బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన సమరశీల పోరాటాలకు ప్రజల్ని సంసిద్ధం చేసేందుకు రూపకల్పన చేయబోతున్నాం అన్నారు. పోరాడి సాధించుకున్న జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి కార్మికులకు నష్టం చేకూర్చే విబిజి రాంజీ చట్టాన్ని తీసుకురావడం జరిగింది అది రద్దు చేసే అంతవరకు అదేవిధంగా రైతులకు నడ్డి వీర్చే డిస్కాం ల విదానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు నష్టం చేసే లేబర్ కోట్లను రద్దు చేసే అంతవరకు దేశవ్యాప్తంగా రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులు కలిసి ఒక ఐక్య సంఘటన ద్వారా బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని లేకుంటే దేశం అభివృద్ధి కుంటుబడి ఆకలి చావులతో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచి ధరల బారాలను గుడిబంధన చేస్తున్న బిజెపి కార్పొరేట్ సంస్థలకి లక్షల కోట్ల రూపాయల రైతులు కల్పిస్తూ ప్రజాధనాన్ని లూటీ చేస్తుంది. ఈ విధానాల పైన దేశవ్యాప్త సంఘటిత ఉద్యమం నిర్వహించాల్సిన అవసరం ఏర్పడింది, అందుకు ఈ రాష్ట్ర మహాసభ వేదిక కాబోతుఅందని అన్నారు. ఈ మాహాసభల జయప్రదం కోసం వేలాదిగా ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాయి కంటి శ్రీనివాస్ జిల్లా కోశాధికారి మాతంగి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రేణికుంట జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్ పి. హరిప్రసాద్ ఐ.ఏ.ఎస్




తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ (ZPHS) ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కరీంనగర్ అసిస్టెంట్ కలెక్టర్ పి. హరిప్రసాద్, ఐఏఎస్ (U/T) ఆకస్మికంగా సందర్శించి పాఠశాల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం (మీid-Day Meal) అమలు విధానం, ఆహార నాణ్యత, వంటశాల పరిశుభ్రత, ఆహార నిల్వ గది (స్టోర్ రూమ్) నిర్వహణ, తాగునీటి సౌకర్యాలు, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, తరగతి గదుల పరిస్థితులను స్వయంగా పరిశీలించారు.విద్యార్థులతో నేరుగా మాట్లాడిన అసిస్టెంట్ కలెక్టర్ భోజనం నాణ్యత, పాఠశాలలో అందుతున్న సదుపాయాలపై వివరాలు తెలుసుకుని వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల యాజమాన్యం పరిశుభ్రత, క్రమశిక్షణ, విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అలాగే మిడ్ డే మీల్స్ నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, రేణికుంట సర్పంచ్ ఎలుక అంజనేయులు, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి వార్డు సభ్యులు బోయిని శంకరయ్య కనపర్తి చంద్రశేఖర్, మరియు తమ్మన్నవేణి శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి

### మచ్చ రమేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి

**జనసైన్యం సిటి**



ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని, ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అక్రమంగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్య తీసుకోవాలని ఏఐఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ అన్నారు అదేవిధంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజులు నియంత్రణ చట్టం అమలు చేయాలని, అదేవిధంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు తమ ఇష్టానుసారంగా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి పాఠశాల లోనే పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారని అన్నారు. మార్కెట్ రేట్ కంటే ఎక్కువ పెట్టి అమ్ముతున్నారని విద్యార్థుల తల్లితండ్రులు పిల్లల చదువు కోసం తమ రెక్కలు ముక్కలు చేసుకొని కష్ట పడుతుంటే వారి శ్రమను ప్రైవేట్ పాఠశాలలు ఫీజుల రూపంలో, యూనిఫామ్ రూపంలో, పాఠ్య పుస్తకాల రూపంలో దోచుకుంటున్నాయని మండిపడ్డారు. ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు విక్రయిస్తే సహించేది లేదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను మరియు నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు అదేవిధంగా జిలా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు.

# ఉల్లాస, ఉపశమన ఆనంద వేదికలు - పిక్నిక్‌లు

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

(18 జూన్ "అంతర్జాతీయ పిక్నిక్ దినోత్సవం" సందర్భంగా)



'పిక్నిక్' అనే పదానికి మూలం 'పిక్-నిక్' అనబడే ఫ్రెంచ్ పదం నుంచి వచ్చిందని, దీని అర్థం ఒక్కొక్కరు ఒక్కో వంటను తీసుకొని వచ్చి అందరూ కలిసి ఆనందంగా రుచు చూసే సంబరం అని తెలుసుకోవాలి. కాలక్రమంలో పిక్నిక్ అనే ఆచారం ఆనందానికి, యాంత్రిక జీవనం నుంచి ఉపశమనానికి, సన్నిహితులతో కలిసి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ బయటి ప్రదేశాల్లో భోజనాలు చేయడానికి వేదికగా బహుళ ప్రచారం పొందింది. దీనినే మనం వనభోజనాల పేరుతో ఊరు వాడ ఏడాదికోసారి తప్పకుండా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. వేగవంతమైన నిత్య జీవన విధానం నుంచి కొన్ని గంటలు ఆహ్లాదకర బహిరంగ ప్రదేశాలకు వచ్చి బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు అందరూ ఏదోఒక అందాల ప్రకృతి ప్రదేశాలకు వెళ్లి అందరూ కలిసి ఆడుతూ, పాడుతూ, సరదాగా గడుపుతూ, భోజనాలు చేస్తూ రోజంతా సంతోషాల విందులను అనుభవిస్తూ ఘనంగా జరుపుకునే పండుగ లాంటిదని పిక్నిక్.

**అంతర్జాతీయ పిక్నిక్ దినోత్సవం:**

పిక్నిక్ అనే వేడుకలో చిన్న లేదా పెద్ద సమూహం పాల్గొన వచ్చు. ఆత్మీయులతో కలిసి సరదాగా గడపుతూ కలిసి భోజనాలు చేస్తూ, మానసిక ఉల్లాసం, శారీరక విశ్రాంతి పొందడం, వినోదాల విందు ఆరగించడం, ప్రకృతి అందాలను అనుభవిస్తూ, మానవ సంబంధాలు బలపడడం, ప్రకృతికి కృతజ్ఞతలు తెలపడం, సంస్కృతుల వినిమయం జరగడం, కుటుంబ అంతా ఒక రోజు స్వేచ్ఛగా గడపడం లాంటి ప్రయోజనాలను పిక్నిక్‌లు కలిగిన ఉన్నాయి. బహుళ ప్రయోజనాలు కలిగిన పిక్నిక్ ఆచారాలను ప్రోత్సహించడానికి ప్రతి ఏట 18 జూన్‌న "అంతర్జాత పిక్నిక్ దినోత్సవం (ఇంటర్నేషనల్ పిక్నిక్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది.

కనీసం ఏడాదికి ఒకసారి కుటుంబాలు, ఆత్మీయులతో కలిసి పిక్నిక్ వెళ్లడం అలవాటుగా మార్చుకోవాలి, ఆత్మీయుల మనసుకు మరింత దగ్గరకు చేరాలి. మంచి రుచికరమైన ఆహారాన్ని ఆస్వాదిస్తూ, సహజ ప్రకృతి అందాలను వీక్షిస్తూ, తిరిగి మానసికంగా / శారీరకంగా రీచార్జ్ అవుతూ జీవితాలను సుసంపన్నం చేసుకుందాం, అన్ని ఆచారాలను పాటిస్తూ ఆనందతాండవం ఆడుదాం, అద్భుత జ్ఞాపకాలను మనో ఆల్బమ్‌లో శాశ్వతంగా దాచుకుందాం.

## మానేరు విద్యాసంస్థల్లో 2026-27 విద్యా సంవత్సరం ఘన ప్రారంభం



**జనసైన్యం సిటి**

కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థల్లో 2026-27 విద్యా సంవత్సరాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను రంగురంగుల అలంకరణలతో పాటు విద్యార్థులను ఆకట్టుకునేలా ప్రత్యేకంగా ముస్తాబు చేశారు.కొత్తగా పాఠశాలలో చేరిన విద్యార్థులకు మానేరు విద్యాసంస్థల చైర్మన్ కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ సునీత రెడ్డి లు పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ కడారి అనంతరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది పాఠశాల విద్యతోనే ఏర్పడుతుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు కూడా ఎంతో అవసరమన్నారు. కరీంనగర్‌లో మానేరు విద్యాసంస్థలు ప్రారంభించి 40 ఏళ్ళు గడిచిందన్నారు. మానేరు విద్యాసంస్థలు విద్యార్థులను కేవలం పాఠ్యాంశాలకే పరిమితం చేయకుండా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు, తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపల్స్, ఇన్‌చార్జీలు, కోఆర్డినేటర్లు, వైస్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ .
టేబుల్ టెన్నిస్ .చెస్
.క్యారం బోర్డు రంగంలో
ఆసక్తిగలవారికి గంటకు
300 రూపాయల చొప్పున
కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్
టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు
ఇవ్వబడును. ముందస్తు బుకింగ్
చేసుకున్న వారికి ఇవ్వబడును
బుకింగ్ చేసుకోవాల్సిన
ఫోన్ నెంబర్
9246966660

## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి
రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం

# సంస్కృతీ, సంప్రదాయాలకు బొడ్రాయి ప్రతీక



**జనసైన్యం సిటి**

బొడ్రాయి ప్రతిష్ఠాపన తెలంగాణ సంస్కృతిలో భాగమని, ఇది గ్రామ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం మానకొండూర్ మండలం ఖాదర్‌గూడెం గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని వీక్షించి గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బొడ్రాయి ప్రతిష్ఠాపన తెలంగాణ ఆచారమని, తెలంగాణ సంస్కృతిలో బొడ్రాయికి ప్రత్యేక స్థానం ఉందని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులతో ఖాదర్‌గూడెం గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఐకమత్యంతో జీవించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, ఆర్థిక సౌభాగ్యం వెల్లివిరియాలని ఆయన కోరుకున్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. యువత మంచి మార్గంలో నడుస్తూ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మండల సర్పంచులు ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, ఖాదరగూడెం గ్రామ సర్పంచ్ కనవేణి అక్షయ శ్రీనివాస్, ఉప సర్పంచు శ్రీలత-రాజేశ్, మాజీ సర్పంచ్ సంటి చంద్రయ్య, పార్టీ నాయకులు కొండ్ర సురేశ్,కనకం కుమార్, జిల్లెల చంద్రయ్య, వంగ పెద్ద రాయమల్లు, ఆకునూరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌లో చేరిక



కొడిమ్యాల ,జనసైన్యం న్యూస్ .

చొప్పదండి నియోజకవర్గంలో ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మ్యాడంపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గాతం అంజయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మిలిటరీ శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, మనాల సర్పంచ్ పాపారావు, దిండు ప్రవీణ్, అమరేందర్ రెడ్డి, బేక్కం రాజ గంగయ్య, శ్రవణ్, జంపా హరీష్, మహేష్, గుర్రాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నాయకులకు సూచించారు.

# ముందస్తు ప్రణాళికతో ఖరీఫ్ కు సన్నద్ధం కావాలి




జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**జనసైన్యం సిటి**

సాంకేతికత, ముందస్తు ప్రణాళికలతో వానాకాలం వ్యవసాయానికి సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలైన పశుసంవర్ధక, మత్స్య, ఉద్యానవన శాఖల ప్రస్తుత పరిస్థితి, రాబోయే ఖరీఫ్ సీజన్ సన్నద్ధతపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల సవాళ్లను తట్టుకుంటూ, రైతుల పెట్టుబడి ఖర్చులను తగ్గించి, నికర ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా అధికారులు సరైన ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని అన్నారు. తృణధాన్యాలు, నూనెగింజలు, పత్తి సాగు పెరిగేలా చూడాలని తెలిపారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వస్తున్నందున ఆ పంటతో తయారయ్యే ఉత్పత్తి పరిశ్రమలు ఏర్పాటును జిల్లాలో ప్రోత్సహించాలని అన్నారు. నాణ్యత గల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని, రైతులకు వాతావరణ అంచనాలు తెలియజేయాలని, యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ పై అవగాహన కల్పించాలని తెలిపారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. వ్యవసాయేతర రంగాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు, రాయితీ పథకాలపై రైతులకు గ్రామాల వారిగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఉద్యానవన శాఖ అందిస్తున్న పథకాలను వివరించే వాల్ పోస్టర్లు ముద్రించి.. రైతు వేదికల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పండ్ల తోటలు, పూల తోటలు, ఆయిల్ సాగు చేస్తూ లాభాలు గడిస్తున్న రైతుల విజయ గాథలను, గ్రామాల్లో వివరించడం ద్వారా వారు సైతం పంటలు సాగు చేసేందుకు ముందుకు వస్తారని పేర్కొన్నారు. చేప పిల్లల విత్తనాల విడుదల సకాలంలో జరిగేలా ఇప్పటినుండే సన్నద్ధం కావాలని తెలిపారు. పశు సంపద అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, పశువుల ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి విజయభారతి, పశుసంవర్ధక శాఖ అధికారి లింగారెడ్డి, ఆత్మ పిడి చత్రు నాయక్, మార్క్ఫెడ్ డిఎం గౌరీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్య హక్కా! వ్యాపారమా!



**జనసైన్యం సిటి**

విద్య హక్కా, వ్యాపారమా ప్రభుత్వాలు ఆలోచించుకోవాలని "నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ (NSF) రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ అన్నారు, బుధవారం రోజున చీూఖీ ఆధ్వర్యంలో కార్పొరేట్ హఠావో, బడ్జెట్ పాఠశాల బచావో పేరుతో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ హర్ష డిగ్రీ కాలేజీలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు, ఈ సమావేశానికి వివిధ విద్యార్థి,ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు, ఈ సమావేశంలో వక్తలు రంగు రాజేశం , చీూఖీ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొందరు కార్పొరేట్ బకాసురులు తయారయ్యారని వారికి విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని ఫీజుల రూపంలో దోచుకోవడమే పనిగా పెట్టుకొని పార్టీలకు కోట్ల రూపాయలు ఫండింగ్ చేస్తాం పదవులు తెచ్చుకుంటాం, ఎంత ఫీజులు వసూళ్లు చేసిన మమ్ములను ఎవ్వరు ఎం చేయలేరని ధీమాతో లక్షల రూపాయల ఫీజులు వివిధ పేర్లతో వసూలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఒక్కే అనుమతితో ఏసీ, ఐఐటీ,నీట్ అంటూ వివిధ పేర్లతో క్యాంపస్లు నడిపిస్తూ లక్షల రూపాయల విద్యావ్యాపారాన్ని కార్పొరేట్ యాజమాన్యాలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, అడ్మిషన్ల ఫీజు 5వేల నుండి 10వేల వరకు వసూళు చేయడమే కాకుండా వివిధ పేర్ల మీద ఏటా ఒక్క విద్యార్థి నుండి దాదాపుగా వేల నుండి లక్షల రూపాయలను వసూలు చేస్తూ అలా సంపాదించిన కోట్ల రూపాయలతో పదవులను కొనుకుందాం అనే దుర్బుద్ధితో విద్యాసంస్థలను సేవల కాకుండా వ్యాపారంగా నడిపిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా కొన్ని కార్పొరేట్ యాజమాన్యాలు విద్యాసంస్థలను బుక్స్,యూనిఫామ్స్ ఇతర సామగ్రి అమ్ముతూ వ్యాపార సంస్థలుగా చేశాయని మండిపడ్డారు, రౌండ్ టేబుల్ సమావేశం వేదికగా ఖబర్ధర్ కార్పొరేట్ బకాసురులరా విధ్యదోపిడి ఆపకపోతే మీకు మంచిర్యాల జిల్లా నుండే పతనం ప్రారంభం అవుతుందంటూ హెచ్చరించారు, అల్ఫోర్స్,శ్రీ చైతన్య, నారాయణ లాంటి ఇతర కార్పొరేట్ యాజమాన్యాలు ప్రభుత్వ పెద్దల అండ మాకే ఉంది, మమ్ములను ప్రశ్నిస్తే కేసులు పెట్టిస్తామని బెదిరిస్తూ విద్య దోపిడీకి పాల్పడుతున్నారని ఇప్పటికైనా తమ బుద్ధి మార్చుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారమే విద్యాసంస్థలను నడిపించాలని లేనిపక్షంలో అలాంటి వాళ్లను మంచిర్యాలలో బొందపెడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో USFI జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, దీ=ూ౦ నాయకులు నక్క తిరుపతి, జనసేన నాయకులు ప్రకాష్, మరియు నీరటి రాకేష్, జాబు ఆశిష్,మణి చరణ్,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ బీసీ స్కూల్‌లో ఘనంగా నూతన విద్యాసంవత్సర వేడుకలు




**జనసైన్యం సిటి**

కరీంనగర్‌లోని ఆల్కాపురి కాలనీలో గల ఏ బీసీ స్కూల్‌లో నూతన విద్యాసంవత్సర ఆరంభ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. నూతన విద్యాసంవత్సరంలోకి అడుగుపెడుతున్న విద్యార్థులందరికీ కరెస్పాండెంట్ మనోజ్ కుమార్ సార్ గారు, హెడ్‌మిస్ట్రెస్ భవిత మేడమ్ గారు మరియు ఉపాధ్యాయ బృందం ఘన స్వాగతం పలికారు. విద్యార్థులకు బొట్టు పెట్టి, పూలతో ఆహ్వానిస్తూ ఆనందభరిత వాతావరణంలో పాఠశాలలోకి స్వాగతించారు. విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ సార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, నూతన విద్యాసంవత్సరంలో క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు నృత్యాలు, ఆటలు మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు. నూతన విద్యాసంవత్సరంలో ప్రవేశపెట్టిన విద్యా విధానాలు, ఆధునిక బోధనా పద్ధతులు విద్యార్థుల భవిష్యత్తుకు మరింత ఉపయోగపడతాయని ఏ బీసీ స్కూల్ యాజమాన్యం తెలిపింది.



## చిన్నారి అభిమాని చిరుకోరిక తీర్చిన పవన్ కళ్యాణ్..!



**జనసైన్యం సిటి**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. అరుదైన డి.ఎన్.డి అనే జన్యుపరమైన వ్యాధితో బాధపడుతూ ఎదుగుదల లేని స్థితిలో, మంచానికే పరిమితం అయిన యువ అభిమాని కోరికను మన్నించి స్వయంగా అతని నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆర్థిక భరోసాతోపాటు భగవంతుని తీర్థప్రసాదాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్రం హనుమకొండ పట్టణంలోని హనుమాన్ నగర్ కి చెందిన 17 ఏళ్ల నిరంజన్ అరుదైన వ్యాధితో పోరాడుతున్నాడు. తన చివరి కోరికగా శ్రీ పవన్ కళ్యాణ్‌ని కలవాలని అభిలషించారు. తెలంగాణ జనసేన నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రివర్యులు బుధవారం స్వయంగా నిరంజన్ ఇంటికి వెళ్లారు. అతన్ని దగ్గరకు తీసుకుని పరామర్శించారు. తల్లిదండ్రులు శ్రీ పొనుగోటి రాంగోపాల్, శ్రీమతి మానసతో మాట్లాడి నిరంజన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యం ఎక్కడ చేయిస్తున్నారు? అతన్ని కాపాడుకోవడానికి ఏం చేయొచ్చు అన్న విషయాలపై ఆరా తీశారు. ధైర్యంగా ఉండాలని భగవంతుడి ఆశీస్సులు బాబుకి ఉంటాయని చెప్పి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం నింపారు. శ్రీ వెంకటేశ్వరస్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించి భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ. లక్ష ఆర్థిక సాయం అందజేశారు. నిరంజన్ ఆరోగ్యం కోసం వరంగల్ విఖ్యాత భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేకంగా పూజలు చేయిస్తానని తెలిపారు.

చలించిపోయిన శ్రీ పవన్ కళ్యాణ్

నిరంజన్ ను చూసేందుకు వచ్చిన శ్రీ పవన్ కళ్యాణ్ ఆతనితో చాలా సమయం గడిపారు. ఇంట్లోకి వచ్చిన పవన్ కళ్యాణ్ లేవలేని స్థితిలో ఉన్న అభిమానిని చూసి చలించిపోయారు. అతని మంచంపై కూర్చుని ఆత్మీయంగా హత్తుకున్నారు. నుదిటిపై ముద్దు పెట్టి ఆప్యాయంగా పలకరించారు. 'చిన్ననాటి నుంచి మీరంటే అభిమానం' అని నిరంజన్ చెప్పిన మాటలు విని కదలిపోయారు. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి తెప్పించిన వస్త్రాన్ని అతనికి కప్పి, కళ్యాణం అక్షతలు ఇచ్చి ఆశీర్వదించారు. భద్రకాళి అమ్మవారి వెండి ప్రతిమకు ఆలయంలో పూజ చేయించి కుటుంబ సభ్యులకు అందజేస్తానని తెలిపారు. నిరంజన్ ఆరోగ్యంగా ఉన్న సమయంలో శ్రీ పవన్ కళ్యాణ్ ని అనుకరిస్తూ చేసిన డాన్సుల తాలూకు వీడియోలు, ఫొటోలను తిలకించారు. అంతా తనని చోటా గబ్బర్ సింగ్ అని పిలుస్తారని నిరంజన్ చెప్పాడు.

కుటుంబ జీవనోపాధికి క్యాంటీన్

ఈ సందర్భంగా నిరంజన్ ఓ కుక్క పిల్ల బొమ్మ చూపి పెంచుకోవాలని ఉందని చెప్పగా, కొని పంపుతానని హామీ ఇచ్చారు. కుక్కను పెంచుకోవడానికి ఇంటి ఓనర్స్ అనుమతి కావాలని నిరంజన్ తండ్రి చెప్పగా, స్వయంగా ఆ ఇంటి ఓనర్స్ ని పిలిపించి మాట్లాడారు. నిరంజన్ తల్లిదండ్రులు వృత్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో కాకతీయ ఆసుపత్రి క్యాంటిన్లో పని చేసేవారమని చెప్పగా, వారి జీవనోపాధి మెరుగుపర్చేందుకు క్యాంటిన్ పెట్టించాలని జనసేన తెలంగాణ రాష్ట్ర నాయకులకి దిశానిర్దేశం చేశారు.నిరంజన్ పరామర్శ పూర్తయిన వెంటనే శ్రీ పవన్ కళ్యాణ్ నేరుగా వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయానికి బయలుదేరి వెళ్లారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారితోపాటు జనసేన పార్టీ తెలంగాణ ఇంఛార్జ్ శ్రీ శంకర్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ తాళ్లూరి, పార్టీ నాయకులు రాధారం రాజలింగం, శ్రీ ఆర్ కె సాగర్ తదితరులు ఉన్నారు.

## బడిబాట - మనబడి, మన బాధ్యత కార్యక్రమంలో విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ

**జనసైన్యం సిటి**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు నిర్వహిస్తున్న "బడిబాట - మనబడి, మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ 2వ డివిజన్ తీగలగుట్టపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఉచిత పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను మేయర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలు విద్యా ప్రమాణాల్లో ముందంజలో నిలవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. అలాగే గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో 10వ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రమశిక్షణను అలవరచుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని మేయర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కరుణ , శ్రీనివాస్ రెడ్డి , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంధన భద్రతా? ఆహార భద్రతా?



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.

భారతదేశం ప్రస్తుతం ఇంధన భద్రత, దిగుమతి వ్యయం, పర్యావరణ పరిరక్షణ అనే మూడు ప్రధాన సవాళ్లను ఎదుర్కొంటోంది. దేశం వినియోగించే ముడి చమురులో దాదాపు 85 శాతం దిగుమతులపై ఆధారపడుతోంది. అంతర్జాతీయ రాజకీయ ఉద్రిక్తతలు, యుద్ధాలు, చమురు ధరల హెచ్చుతగ్గులు భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో పెట్రోల్‌లో ఇథనాల్ కలపడం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ముఖ్య విధానాల్లో ఒకటిగా మారింది. ప్రస్తుతం 20 శాతం వరకు ఇథనాల్ మిశ్రమాన్ని లక్ష్యంగా పెట్టుకోగా, భవిష్యత్తులో మరింత పెంచే అవకాశాల గురించి చర్చ జరుగుతోంది.

అయితే ఈ విధానం నిజంగా దేశ ప్రయోజనాల కోసమేనా? లేక దీని వెనుక పర్యావరణ, ఆహార భద్రత, సామాజిక ప్రభావాలను విస్మరిస్తున్నామా అనే ప్రశ్నలు కూడా బలంగా వినిపిస్తున్నాయి.

ఇథనాల్ అనేది ప్రధానంగా చెరకు, మొక్కజొన్న, బియ్యం వంటి వ్యవసాయ పంటల నుంచి తయారయ్యే ఆల్కహాల్. దీనిని పెట్రోల్‌లో కలపడం ద్వారా దిగుమతి చమురుపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చని ప్రభుత్వం చెబుతోంది. కొంత మేరకు ఇది వాస్తవమే. విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి తగ్గుతుంది. చెరకు రైతులకు కొత్త మార్కెట్ లభిస్తుంది. కార్బన్ ఉద్గారాలు కూడా కొంత తగ్గవచ్చు. అందుకే అమెరికా, బ్రెజిల్ వంటి దేశాలు కూడా ఇథనాల్ మిశ్రమాలను ఉపయోగిస్తున్నాయి.

అయితే విధానాన్ని సమర్థించడం ఒక్కటే కాదు; దాని దీర్ఘకాలిక ప్రభావాలను కూడా పరిశీలించాలి. అత్యంత ముఖ్యమైన ప్రశ్న ఆహార భద్రతకు సంబంధించినది. ఇప్పటికే భారతదేశంలో పోషకాహార లోపం, ఆహార ధరల పెరుగుదల, నీటి కొరత వంటి సమస్యలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మనుషులు తినే పంటలను ఇంధన తయారీకి మళ్లించడం ఎంతవరకు సమంజసం? చెరకు, మొక్కజొన్న, బియ్యం వంటి పంటలు ఆహార వ్యవస్థలో కీలక భాగాలు. వాటిలో గణనీయమైన భాగాన్ని ఇంధన పరిశ్రమకు మళ్లిస్తే భవిష్యత్తులో ఆహార ధరలపై ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉంది.

ఇథనాల్ తయారీలో మరో ప్రధాన సమస్య నీటి వినియోగం. ఒక కిలో చెరకు ఉత్పత్తికి వేల లీటర్ల నీరు అవసరమవుతుందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇప్పటికే మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు భూగర్భ జలాల క్షీణతను ఎదుర్కొంటున్నాయి. ఇలాంటి సమయంలో చెరకు సాగును మరింత ప్రోత్సహించడం నీటి సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేసే అవకాశం ఉంది. పర్యావరణ పరిరక్షణ పేరుతో చేపట్టే విధానం మరో ప్రకృతి వనరును నాశనం చేస్తే దానిని స్థిరమైన అభివృద్ధి అని చెప్పలేం.

వాహనాల సాంకేతిక అంశాల విషయానికి వస్తే, ఇథనాల్ మిశ్రమం వల్ల కొన్ని సమస్యలు ఉన్నాయని ఆటోమొబైల్ నిపుణులు అంగీకరిస్తున్నారు. ఇథనాల్ నీటిని ఆకర్షించే స్వభావం కలిగి ఉంటుంది. పాత మోడల్ వాహనాల్లో రబ్బరు గొట్టాలు, సీల్స్, ఇంధన వ్యవస్థ భాగాలపై దీర్ఘకాల ప్రభావం ఉండవచ్చు.



అయితే ప్రస్తుతం విక్రయిస్తున్న అనేక వాహనాలను ఇ-20 (20 శాతం ఇథనాల్) ప్రమాణాలకు అనుగుణంగా తయారు చేస్తున్నామని తయారీ సంస్థలు చెబుతున్నాయి. కాబట్టి అన్ని వాహనాలు వెంటనే దెబ్బతింటున్నాయనే వాదనకు బలమైన ఆధారాలు లేవు. కానీ పాత వాహన యజమానులపై అదనపు నిర్వహణ భారం పడే అవకాశం మాత్రం ఉంది.

ఇన్సూరెన్స్ కవరేజీ విషయంలో కూడా సోషల్ మీడియాలో అనేక ప్రచారాలు జరుగుతున్నాయి. సాధారణంగా ప్రభుత్వం అనుమతించిన ఇంధనాన్ని ఉపయోగించినందుకు మాత్రమే ఇన్సూరెన్స్ క్లెయిమ్ తిరస్కరించబడుతుందని చెప్పే అధికారిక విధానం ప్రస్తుతం లేదు. అయితే వాహనం తయారీదారు సూచించిన ప్రమాణాలకు విరుద్ధంగా అధిక ఇథనాల్ మిశ్రమాన్ని ఉపయోగిస్తే వారంటీ లేదా సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అందువల్ల ప్రజలు వాస్తవ సమాచారం, అధికారిక మార్గదర్శకాలనే ఆధారంగా తీసుకోవాలి.

కేంద్ర మంత్రి Nitin Gadkari కుటుంబ సభ్యులకు ఇథనాల్ పరిశ్రమలతో సంబంధాలున్నాయని రాజకీయ విమర్శలు తరచూ వినిపిస్తుంటాయి. అయితే ఏ ప్రజా విధానంపైనా విమర్శలు వచ్చినప్పుడు వాటిని వాస్తవాల ఆధారంగా పరిశీలించాలి. ఒక విధానం వల్ల కొందరు వ్యాపారవేత్తలు లాభపడటం, ఆ విధానం పూర్తిగా వారి ప్రయోజనాల కోసమే రూపొందించబడిందని నిరూపించదు. అదే సమయంలో విధాన నిర్ణయాల్లో పారదర్శకత, ప్రయోజనాల సంఘర్షణలపై పూర్తి వివరాలు ప్రజలకు అందుబాటులో ఉండటం ప్రజాస్వామ్యంలో అత్యంత అవసరం.

100 శాతం ఇథనాల్‌తో నడిచే వాహనాల విషయానికి వస్తే, బ్రెజిల్‌లో ఫ్లెక్స్-ఫ్యూయల్ వాహనాలు ఇప్పటికే ఉన్నాయి. అవి ప్రత్యేకంగా రూపొందించిన ఇంజిన్లతో పనిచేస్తాయి. సాధారణ పెట్రోల్ వాహనాల్లో నేరుగా 100 శాతం ఇథనాల్ పోయడం సాధ్యం కాదు. కాబట్టి భవిష్యత్తులో అటువంటి వాహనాలు వస్తే వాటికి ప్రత్యేక సాంకేతిక ప్రమాణాలు అవసరం అవుతాయి.

అసలు ప్రశ్న ఏమిటంటే, ఇంధన భద్రత కోసం మనం కేవలం ఇథనాల్‌పైనే ఆధారపడాలా? సమాధానం కాదు. ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ వాహనాలు, హైడ్రోజన్ ఇంధనం, బయోగ్యాస్, ప్రజా రవాణా వ్యవస్థల విస్తరణ వంటి అనేక ప్రత్యామ్నాయ మార్గాలు పరిశీలిస్తున్నారు. భారతదేశంలో వ్యవసాయ వ్యర్థాలు, నగర ఘన వ్యర్థాలు, ఆహార అవశేషాల నుంచి తయారయ్యే రెండో తరం బయోఫ్యూయల్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. ఇవి ఆహార పంటలతో పోటీ పడవు. అదే విధంగా సౌరశక్తి, గాలి శక్తి ఆధారిత విద్యుత్ ఉత్పత్తిని వేగంగా విస్తరించడం ద్వారా విద్యుత్ వాహనాలకు స్వచ్ఛమైన శక్తిని అందించవచ్చు.

ఇంధన విధానం కేవలం చమురు దిగుమతుల సమస్యకు పరిష్కారం మాత్రమే కాదు; అది వ్యవసాయం, నీటి వనరులు, ఆహార భద్రత, పర్యావరణం, వినియోగదారుల ప్రయోజనాలు అన్నింటినీ ప్రభావితం చేస్తుంది. అందువల్ల ఇథనాల్ విధానాన్ని అంధంగా సమర్థించడం ఎంత ప్రమాదకరమో, పూర్తిగా వ్యతిరేకించడం కూడా అంతే ప్రమాదకరం. అవసరమైనది శాస్త్రీయ ఆధారాలు, పారదర్శక నిర్ణయాలు, ప్రజా చర్చ. ఆహారాన్ని ఇంధనంగా మార్చే ముందు ఆకలిని నిర్మూలించే బాధ్యత ప్రభుత్వాలపై ఉందనే విషయాన్ని మర్చిపోరాదు. దేశానికి ఇంధన భద్రత అవసరమే, కానీ అది ఆహార భద్రత, నీటి భద్రత, పర్యావరణ సమతుల్యతలను తాకట్టు పెట్టి సాధించకూడదు. అదే నిజమైన స్థిరమైన అభివృద్ధి మార్గం.



దేవ ప్రదీప్‌కు జన్మదిన శుభాకాంక్షలు

# భాధ్యత లేని తల్లితండ్రులు

జనసైన్యం సిటి

sharpగా ఆలోచించలేని పోలీస్ డరెవిన్యూ ,అటవీ శాఖ అధికారులు. అడుగడుగునా అందరిదీ నిర్లక్ష్యమే...పాప మిస్సింగ్ కేస్ లో ఓవర్ యాక్షన్ చేసి అన్యాయంగా ఆ కు క్కని కూడా చంపేశారు.అదేమన్నా ట్రైన్డ్ డాగ్ ఆ ...దాని మెడలో GPS వేస్తే పోయి ఆచూకీ కనిపెట్టడానికి? ఒక సంవత్సరం వయసుకూడా లేని కుక్కపిల్ల.అది అసలే బెదిరిపోయి ఉంది, ముందు దాన్ని కూల్ చేయడానికి ప్రయత్నించకుండా ఇంకా దాన్ని బెదరగొట్టి చంపేశారు అందరూ కలిసి....ముందు ఆ పాప అమ్మని ఆ చెంప ఈ చెంపా వాయించి పెట్టాలి, అడవిలో ఉంటూపిల్లని జాగ్రత్తగా చూసుకోకుండా వదిలేసి, ఇప్పుడు భాధ్యత పోలీస్ లదే, నా పాపని నాకు అప్పగించాలి అంటుంది.... అంతకంటే ముందు ఆమెకు పెళ్లి చేసిన తల్లిదండ్రుల్ని చెప్పుతో కొట్టాలి, తనే ఇంకా పిల్లలా వుంది, తనకి ఇంకో ఇద్దరు పిల్లలు....మెచ్యూరిటీ లేని వయసులో పెళ్లిళ్లు చేస్తే ఇలాగే ఉంటారు!! తన జాగ్రత్త తనే తీసుకోని వయసులో మెంటల్ స్టెబిలిటీ, పరిపక్వత లేని వయసులో పెళ్లిళ్లు చేసి, పిల్లల్ని కంటే ఇలాగే అఘోరిస్తాయి బతుకులు....నాకు తెలిసి బిడ్డ చలిలి నిపోయింది తప్పిపోయింది అనే బాధ ఏంటో కూడా తెలియని వయసులో



అపరిపక్వతలో ఉంది ఆ అమ్మాయ్....ఇన్ని రోజులు అవుతుంటే బిడ్డ అస్సలు ఉన్నట్ట లేనట్టు, ఎక్కడ అయినా వుంటే పర్లేదు కానీ ఇంకేదైనా జరిగిందా అనే అనుమానం కూడా వస్తుంది.

# పేదలకు ఆపద్బంధుగా సీఎంఆర్ఎఫ్




జనసైన్యం సిటి

ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అందించే సాయం నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆపద్బంధుగా నిలుస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం గన్నేరువరం మండల కేంద్రంలోని రైతు వేదిక లో మండలానికి చెందిన 29 మంది లబ్ధిదారులకు 8,11,500 రూపాయల విలువ చేసే చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అనారోగ్యం, ప్రమాదాలు, అత్యవసర వైద్య చికిత్సల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సాయం ఎంతో ఉపయోగపడుతోందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు వైద్య చికిత్స అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు.ప్రజల కష్టసుఖాల్లో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వేలాది కుటుంబాలు ఉపశమనం పొందుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వైద్య ఖర్చుల భారం కారణంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం పెద్ద ఊరటనిస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గన్నేరువరం ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి రామయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునిల్, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి, సర్పంచులు కొమురయ్య, సంతోష్, అంజిరెడ్డి, ఉదయ్, చంద్రయ్య, ప్రకాశ్, పార్టీ నాయకులు మాతంగి అనిల్, నవీన్ తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

గోపాలపూర్ లో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

గన్నేరువరం మండలం గోపాలపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన కిచెన్ షెడ్‌తో పాటు సీసీ రోడ్డును మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శిలాఫలకాలను ఆయన ఆవిష్కరించి అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రహదారులు, తాగునీటి సౌకర్యాలు, విద్య,ఆరోగ్య రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వంట గదుల నిర్మాణాలతో మరింత మెరుగైన వాతావరణంలో మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వహించే వీలు కలుగుతుందన్నారు. అలాగే సీసీ రోడ్డు నిర్మాణం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు రాకపోకలు సులభతరం అవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంఈవో రామయ్య, సర్పంచ్ సంతోష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునిల్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఆంజనేయులు, పార్టీ నాయకులు అలువాల కోటి, మాతంగి అనిల్, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

గునుకుల కొండాపూర్ లో...

గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు న్యాలపట్ల మనమ్మ - బాలయ్య దంపతుల గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆ దంపతులకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల కవిత-సంతోష్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునిల్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా నడుస్తున్న ప్రైవేట్ కళాశాలలను మూసివేయాలి

జనసైన్యం సిటి




భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ USFI కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలో ఉన్న పర్మిషన్ లేకుండా నడుపుతున్న జూనియర్ కళాశాలలను మూసివేయాలని కోరుతూ DIEO ఆంజనేయ రావు గారికి వినతి పత్రం అందించడం జరిగింది,అనంతరం ఆ సంఘ జిల్లా కార్యదర్శి సంద గణేష్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా జూనియర్ కళాశాలలో పర్మిషన్ లేని కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని హెచ్చరించారు ఒకే క్యాంపస్ పేరుతో అనేక క్యాంపస్లు నడుపుతున్న డిఐఈఓ ఎంక్వయిరీ చేసి నడుపుతున్న క్యాంపస్ ల పైన విచారణ కమిటీ వేయాలని కోరుతున్నాం అధిక ఫీజులు వసూలు చేస్తున్న జూనియర్ కళాశాలలను మూసివేయాలి కళాశాలలో యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని కోరుతున్నాం పేద విద్యార్థులను ఫీజుల పేరుతో తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న యాజమాన్యాన్ని చీటింగ్ కేసు పెట్టాలని కోరుతున్నాం .లక్షలాది రూపాయల ఫీజు తీసుకుంటున్న ఈ తెలంగాణ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు ప్రైవేట్ విద్యా సంస్థలు ఫీజులను ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నది ఎక్కువ ఫీజులు తీసుకుంటున్న కాలేజీల గుర్తింపును రద్దు చేయాలి లేనిపక్షంలో కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు . వినతి పత్రం అందించడంలో పాల్గొన్నవారు ఉమామహేశ్వర్ అభిలాష్ గణేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ లో చేరిన కమలం కార్యకర్తలు

జనసైన్యం సిటి



మానకొండూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన సుమారు 40 మంది బీజేపీ కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ లో చేరిన ప్రముఖుల్లో పిట్టల కృష్ణ, శీలం సంతోష్, అడప సాగర్, జెట్టి శంకర్, గాలిపెల్లి గణేష్, పిట్టల రాజు, గంధం కనకరాజు, ముత్యం అజయ్, శీలం సతీష్, తాళ్ల సాయి, పవన్, లక్ష్మినారాయణ గుర్రాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రభుత్వం పారదర్శకంగా పాలన సాగిస్తోందని పేర్కొన్నారు.రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ మత విద్వేషాలు రెచ్చగొడుతున్నదని, అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కమలనాథులు ఎప్పటికప్పుడు మత రాజకీయాలను ప్రోత్సహిస్తుంటారని ఆరోపించారు. దేశ ప్రజలు ఇప్పుడు బీజేపీ తీరును పూర్తిగా అర్థం చేసుకున్నారని, అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీనే ప్రత్యామ్నాయంగా భావిస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా మరింత బలోపేతమవుతోందని, తెలంగాణలో కూడా పార్టీకి రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు కాంగ్రెస్‌లో తగిన గుర్తింపు, ప్రాధాన్యత ఉంటుందని డాక్టర్ కవ్వంపల్లి హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి కృషి చేసి ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, లింగాపూర్ గ్రామశాఖ పార్టీ అధ్యక్షుడు తాళ్ల సంపత్, ఉప సర్పంచ్ వెంకటేశ్, పార్టీ నాయకులు రాజయ్య,భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ సమస్యల పరిష్కారం, భవన నిర్మాణానికి కృషి చేస్తాం




**జనసైన్యం సిటి**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో నగరంలోని వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, వాకర్స్ అసోసియేషన్ భవన నిర్మాణానికి కృషి చేస్తామని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు స్పష్టం చేశారు. బుధవారం కరీంనగర్ లోని కొండ సత్యలక్ష్మీ ఫంక్షన్ హాల్ లో "వాకర్స్ ఇంటర్నేషనల్" డిస్ట్రిక్ట్ 304, కరీంనగర్ రీజియన్ 12 ఆధ్వర్యంలో రెండవ కేబినెట్ సమావేశం ఘనంగా జరిగింది. సమావేశంలో నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి... వాటి పరిష్కార మార్గాలను అన్వేషించారు. సమాజ హితం కోసం వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ చేస్తున్న సమాజిక సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. ఈ సంధర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ... ఆరోగ్యమైన సమాజాన్ని నిర్మాణం చేసేందుకు వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ స్థాపించబడిందని అన్నారు. 304 వాకర్స్ అసోసియేషన్ క్లబ్ స్థాపించి 6 మాసాలు పూర్తైన సందర్భంగా రెండవ కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసి సభ్యులంతా ఏకగ్రీవంగా పలు నిర్ణయాలు తీస్కోని... త్రీర్మానించడం హర్షనీయం అన్నారు. రాబోయే రోజుల్లో వాకర్స్ అసోసియేషన్ క్లబ్ ద్వారా ఎలాంటి సామాజిక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెల్లాలనే ఆలోచనలు చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. ఆరోగ్యమైన సమాజ నిర్మాణం కోసం వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ క్లబ్ చేపడుతున్న కార్యక్రమాలు చాలా అభినంధనీయమన్నారు. కేబినెట్ సమావేశం వేదికగా కరీంనగర్ లో వాకర్స్ భవన నిర్మాణం చేపట్టాలనే ప్రతిపాదనను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ లో వాకర్స్ అసోసియేషన్ భవనం నిర్మించడానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో నగరపాలక సంస్థ పక్షాన అవసరమైన నిధులను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంబంధిత విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెల్లి నగరంలోని అంబేడ్కర్ స్టేడియం ఆవరణలో భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించేలా కోరడం జరుగుతుందని తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ భవన నిర్మాణం చేపడితే రాబోయే తరాలకు అది ఒక స్పూర్తిగా నిలుస్తుందని అన్నారు. వాకర్స్ అసోసియేషన్ చేపట్టే సమాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి సభ్యుడు భాగస్వాములై మంచి ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించాలని కోరారు. ప్రతి నిత్యం ఉదయం, సాయంత్రం నడక సాగించే వాకర్లు ఆరోగ్యం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. నగరంలో వాకర్స్ కోసం అవసరమైన వసతుల కల్పనకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ముఖ్యంగా అసోసియేషన్ సొంత భవన నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుతో పాటు స్థల సమస్యను పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్, రీజియన్ ప్రతినిధులు మురళి, గోపాల్ రెడ్డి, మాధవరావు,ఎల్లగౌడ్, కుమార స్వామి, కార్యక్రమ నిర్వాహకులు సుధాకర్ రావు, రమణారెడ్డి, సమ్మిరెడ్డి, రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో వెంటనే విలీనం చేస్తూ ప్రకటించాలి




ఆర్టీసీ ఉద్యోగులందరిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ అపాయింట్‌మెంట్ డేట్ ప్రకటించాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇదురు వెంకన్న డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రీజినల్ సమావేశంలో భవిష్యత్ కార్యచరణపై దిశానిర్దేశం చేశారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019లో బిఆర్ఎస్ ప్రభుత్వంలో 55 రోజుల సమ్మెను నిర్దాక్షిణంగా అణచివేశారని వాపోయారు. ఈ క్రమంలో ఆర్టీసీ కార్మికులు 36 మంది ఆత్మబలిదానాలు చేసుకున్నా అప్పటి ప్రభుత్వం కనికరించకపోగా ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదన్నారు. కార్మిక సంఘాలు లేకుండా రద్దు చేశారని మండ్డిపడ్డారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మికుల వేతన సవరణ, కేటగిరీల ఖాళీల భర్తీ, పనిభారం తగ్గింపు వంటి డిమాండ్ల కోసం ప్రభుత్వం ఉద్యమించామన్నారు. 2023లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో తమ డిమాండ్లకు సానుకూలంగా స్పందించి అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చి ఏళ్లు గడుస్తున్నా సమస్యలు పరిష్కారం కావడంతో ఏప్రిల్ 22న సమ్మెకు దిగామని, ఈ క్రమంలో తొందరపడి శంకర్ గౌడ్ అనే కార్మికుడు మరణించడం బాధాకరమన్నారు. దీంతో ప్రభుత్వం వెంటనే స్పందించి అత్యవసర కేబినెట్లో మంత్రులతో కమిటీ ఏర్పాటు చేసి చర్చలకు పిలిచింది. అప్పుడు సీఎం ముందుగా విలీనం కావాలా? గుర్తింపు సంఘం ఎన్నికలు కావాలా? అని అడిగితే కార్మిక సంఘాలకు ముందు గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని కోరినట్లు తెలిపారు. ప్రస్తుతం ముందుగా గుర్తింపు సంఘం ఎన్నికల తర్వాతే విలీనం అంటూ సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించి కార్మికులను అయోమయానికి గురిచేస్తున్నారన్నారు. ముందుగా గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆర్టీసీ జేఏసీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ముందుగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనమే చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి రాతపూర్వకంగా వినతిపత్రం ఇచ్చినట్లు స్పష్టం చేశారు. ఆర్టీసీ సమ్మె తర్వాత ఈ ఏడాది మే1న ఆర్టీసీ కార్మిక సంఘాలతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడినప్పుడు తాము విలీనమే ముందు జరగాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అన్ని కార్మిక సంఘాలు కూడా ముందు విలీనానికే మొగ్గు చూపుతున్నందున సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మిక సంఘాల ఎన్నికల ప్రక్రియను ఆపేసి విలీన ప్రక్రియను చేపట్టాలని కోరారు. 18న కేబినెట్ సమావేశంలో చర్చించి విలీన ప్రక్రియను ప్రకటించి కార్మికుల గందరగోళ పరిస్థితులకు తెరదించాలన్నారు. ఆర్టీసీ ఉద్యోగులందరిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ అపాయింట్‌మెంట్ డేట్ ప్రకటించాలన్నారు. ప్రభుత్వం స్పందించక పోతే మరో ఉద్యమానికి ఆర్టీసీ కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రెస్ మీట్ లో ఎ. ఐ. టీ. యు.సి రాష్ట్ర కార్యదర్శి టేకు మల్ల సమ్మయ్య, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బెజ్జంకి కాళిదాస్, రీజనల్ కార్యదర్శి కొమ్మ కొమురయ్య యాదవ్, జోనల్ కమిటీ సభ్యులు ఎ.శ్రీనివాస్ రావు, బొడిగే మహేష్, మంథని, జగిత్యాల డిపో కార్యదర్శులు జీ.రమేష్,లక్ష్మణ్, మంథని డిపో అధ్యక్షులు.వై.ఎస్. రెడ్డి, కరీంనగర్ 2వ డిపో కమిటీ సభ్యులు.జీ.ఎల్.నారాయణ టీ.సదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సమాజం విద్యా అభివృద్ధి జరగాలి




రవీంద్రభారతి లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుంతరావు, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి,వైస్ చైర్మన్ అల్లం భాస్కర్ లకు సన్మాన కార్యక్రమం.

ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ .

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య,శ్యామ్ మోహన్ , మున్నూరు కాపు ముఖ్య నేతలు .మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...

నూతనంగా మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, బీసీ సంక్షేమ శాఖ సలహాదారు వి.హనుమతరావు , అల్లం భాస్కర్ లకు అభినందనలు .మేము బొమ్మ వెంకన్న దగ్గర విద్యార్థి నాయకుడిగా పని చేసిన రోజులు జ్ఞాపకం చేసుకుంటాం.

మున్నూరు కాపు సమాజానికి కరీంనగర్ లో మున్నూరు కాపు సత్రం, వేములవాడ లో మున్నూరు కాపు సత్రం, కాచిగూడ లో మున్నూరు కాపు హాస్టల్ నిర్మించుకున్నారు .త్వరలోనే కోకాపేట స్థలంలో మున్నూరు కాపు భవనానికి 5 కోట్లు రూపాయలు మంజూరు చేస్తున్నాం .ఈ నెల లోన్ ప్రొసీడింగ్స్ ఇచ్చి పనులు ప్రారంభించాలి .మున్నూరు కాపు సమాజం విద్యా అభివృద్ధి జరగాలి ..ఐఏఎస్ లు కావాలి .కింది స్థాయి కుటుంబాలకు విద్యకు సహకారం అందించాలి ..ఇటీవల జరిగిన కుల సర్వే లో ఉన్నత స్థాయిలో ఉన్న కుటుంబాలు పరిశీలిస్తే ఎక్కడైతే మంచి చదువులు చదివారో ఆ కుటుంబాలు అభివృద్ధి చెందాయి .బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అల్లం భాస్కర్ నాకు ఆప్తులు..మున్నూరు కులానికి సంబంధించిన హక్కుల కోసం కొట్లాడతారు.రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేయాలి మున్నూరు కాపు ఐక్యం చేయాలి .బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తండ్రి బొమ్మ వెంకన్న అని పేరు తెచ్చుకోవాలీ ..మున్నూరు కాపు ఐక్యంగా ఉన్నామని సంఘటితం కావాలి ప్రభుత్వం అండగా ఉంటుంది ..మన పిల్లల ఉన్నత విద్యకు సహకారం అందిద్దాం..రాజకీయాలు అతీతంగా మున్నూరు కాపు లు ఐక్యంగా ఉండాలి..



## ప్రభుత్వ పాఠశాలలు ముద్దు ప్రైవేటు పాఠశాలలు వద్దు.




రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని రేపాక గ్రామ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులను చేరిక చేసే లక్ష్యం తో, రేపాక గ్రామ పంచాయతీ పాలక వర్గం కీలక నిర్ణయం తీసుకుంది. అంగన్వాడీ తో పాటు, 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్నా కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సర్పంచ్ కాత మల్లేశం తెలిపారు, ప్రభుత్వ స్కూల్ లలో నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాలు, యూనియఫామ్ లు, అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. గ్రామ ప్రజలు తమ పిల్లలను ప్రైవేట్ స్కూల్ లలో చేర్చవద్దని అలా చేస్తే వారికి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను వారికి లబ్ది పొందకుండా వారికి ప్రాధాన్యం కూడా ఇవ్వడం జరగదని అన్నారు అలాగే నిన్నటి నుంచి వస్తున్న ప్రయివేట్ పాఠశాలల స్కూల్ బస్సులను అపి వెనుకకు పంపడం కూడా జరిగింది... దాంట్లో భాగంగానే ఈరోజు చేపట్టిన బడి బాట కార్యక్రమం లో భాగంగానే పాఠశాల నుంచి బస్ స్టాప్ మీదుగా గ్రామ పంచాయతీ పలు విధుల్లో తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలు ముద్దు ప్రైవేటు పాఠశాలలు వద్దు అనే నినాదం తో ఊరంతా ర్యాలీ తీశారు..వారు మాట్లాడుతూ అనుభవం కల ఉపాధ్యాయులచే బోధిచడం జరుగుతుందని ఉప సర్పంచ్ కోదాని మహేష్ పేర్కొన్నారు. ఈ బడి బాట కార్యక్రమం లో స్కూల్ H. M రేవతి దేవి ఉపాధ్యాయులు మరియు, అంగన్వాడీ సిబ్బంది, వార్డ్ మెంబెర్స్, గ్రామ నాయకులు, మధుసూదన్ రెడ్డి, రొండ్ల స్వరూప, పుల్లూరి కవిత, స్కూల్ చైర్మన్, C. A లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.....

## సవరన్ స్ట్రీట్ సెక్టర్ వావిలాలపల్లిలో బడిబాట కార్యక్రమం

కరీంనగర్ సవరన్ స్ట్రీట్ క్లస్టర్ సెక్టార్ వావిలాలపల్లిలో జరిగిన బడి బాట కార్యక్రమంలో తల్లులు, పిల్లలు మరియి కిషోర బాలికల ఆధ్వర్యంలో బడి బాట ర్యాలీ నిర్వహించడం జరిగింది ఇందులో "ప్రైవేట్ స్కూల్స్ వద్దు అంగన్వాడీ స్కూల్ ముద్దు" అని అలాగే "ఆట పాట ల విద్య అంగన్వాడీ విద్య"పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని తల్లులను కోరారు అంగన్వాడీ టీచర్లు స్వప్న, ఇందిరా రాణి, సులోచన, ప్రభలత మరియి ఆయాలు, ఏఎన్ఎం రమ పాల్గొన్నారు.








లింగాల వెంకటేష్ కు జన్మదిన శుభాకాంక్షలు

## 3వ డివిజన్‌లో 'అమ్మ మాట - అంగన్వాడిబాట' కార్యక్రమం



**జనసైన్యం సిటి**

నగర పాలక సంస్థ 3వ డివిజన్ వల్లంపహాడ్ పరిధిలోని సంతోష్ నగర్ అంగన్‌వాడీ స్కూల్‌లో బుధవారం అమ్మ మాట - అంగన్వాడిబాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ బడులలో చేరికలను ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి చిన్నారులకు అంగన్‌వాడీ సిబ్బంది సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ సాదినేని లావణ్య-మునిందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్ల లోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతో మేలు చేస్తాయని, ఇక్కడ అందించే పౌష్టికాహారం, ప్రాథమిక విద్య పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందన్నారు. అర్హులైన పిల్లలందరినీ తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఆమె కోరారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో చేరనున్న చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అరెల్లి అంజమ్మ, ఆయా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ధ్యానం ఆందోళన అదుపుకు దివ్యౌషధం



నేదునూరి కనకయ్య

ఆధునిక మానవ జీవితం శాస్త్ర సాంకేతికంగా ఎంత ముందుకు వెళుతున్నప్పటికీ అంతకంటే ఎక్కువగా మానసిక ఒత్తిడికి గురౌతుంది. ఉరుకుల పరుగుల జీవితం పోటీ ప్రపంచం ఉద్యోగ వ్యాపారాల్లో సవాళ్లు మనిషిని నిరంతరం ఆందోళన ఒత్తిడి వైపు నెట్టుతున్నాయి. మానసిక రుగ్మతల నుండి ఉపశమనం పొందేందుకు ధ్యానం గొప్ప ఆయుధం. మానసిక ఆరోగ్య స్థితిని మెరుగుపరుచుకోవడానికి వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నప్పటికీఅన్నింటికంటేసహజమైన సురక్షితమైన రూపాయి ఖర్చు లేని ఏకైక మార్గం ధ్యానం.ధ్యానం శారీరక మానసిక ఆరోగ్యానికి దివ్యౌషధం

ప్రాచీన కాలము నుండి భారతదేశంలో ఋషులు మునులు ఆచరించిన జీవన విధానమే ధ్యానం. యోగ ధ్యానం నేడు ప్రపంచ వ్యాప్తంగా మానసిక శారీరకఆరోగ్యానికి ఒక దివ్యఔషదంగా శాస్త్రీయంగా నిరూపించబడింది.

ధ్యానం మొదట్లో కష్టం అనిపించిన తర్వాత ధ్యాన సాధన ధ్యానం సామర్థ్యాన్ని పెంచుతుంది .ధ్యానం చేయడం వల్ల గతాన్ని మర్చిపోయి వర్ధమాన జీవితంలో ముందుకుసాగడానికి కావలసిన సామర్థ్యాన్ని సమకూర్తుంది.

### సాకులు వద్దు ధ్యానం ముద్దు

నాకు ధ్యానం చేయడానికి సమయం లేదు. చేయాలని ఉంది వీలు కావడం లేదు ధ్యానం నేను చేయలేను అని చాలా మంది సాకులు చెబుతారు. ఇక్కడ చెల్లని రూపాయికి గీతలు ఎక్కువ చాతగానివానికి మాటలు ఎక్కువ అనే సామెత గుర్తుకొస్తుంది. నాకు శ్వాస తీసుకోవడానికి సమయం లేదని ఎవరు చెప్పరు. శ్వాస తీసుకోకపోతేమనిషి జీవించలేడు .సంపూర్ణ ఆరోగ్యానికి యోగ ధ్యానం ప్రాణాయామం ముఖ్యమైనవి ఈ మూడు మానవుణ్ణి అన్ని రకాల వ్యాధుల నుండి దూరంగా ఉంచుతాయి.

### ఆందోళనలు ధ్యానం

ఆందోళన కలిగినప్పుడు మెదడులో ఆలోచనల వేగం విపరీతంగా పెరుగుతుంది. భవిష్యత్తు గురించి భయం గతం గురించిన నిరాశ మనిషిని చుట్టుముడుతాయి. ఈ స్థితిలో మెదడులో ఫైట్ అర్ ఫ్లైట్ వ్యవస్థయాక్టివేట్అవుతుంది. దీనిని ధ్యానం ద్వారా అదుపు చేయవచ్చును.

కార్టిసోల్ హార్మోన్ నియంత్రణ

ఒత్తిడి సమయంలో శరీరంలో కార్టిసోల్ హార్మోన్ రిలీజ్ అవుతుంది. ధ్యానంచేయడం వల్లఈ హార్మోన్ ఉత్పత్తి తగ్గుతుంది.

ఆల్ఫా తరంగాల ఉత్పత్తి

ధ్యానంలో ఉన్నపుడు మెదడులో ఆల్ఫా తరంగాలు ఉత్తేజితమై మనసుకు ప్రశాంతత స్థిరత్వాన్ని చేకూరుస్తాయి.

### ధ్యానం ప్రస్తుత క్షణం పై దృష్టి

ప్రస్తుతక్షణంపైదృష్టి పెడుతుంది. ధ్యానం మనల్ని గతం నుండి భవిష్యతు నుండి తప్పించి ప్రస్తుత క్షణం మీద దృష్టిపెట్టేలా చేస్తుంది. ధ్యానం వల్ల అనవసరపు భయాలు ఊహలు అనుమానాలు తొలిగిపోతాయి.

ధ్యానం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

ధ్యానం కేవలం మానసిక ప్రక్రియ మాత్రమే కాదు .శారీరక వ్యవస్థ మొత్తాన్ని సమతుల్యతలోకి తెస్తుంది.

రక్తపోటు(B P) నియంత్రణ

ధ్యానం వల్ల నరాల వ్యవస్థ బలపడి రక్తనాళాలు రిలాక్స్ కావడం వల్ల రక్త ప్రసరణను సాఫీగా మార్చుతుంది .అధిక రక్తపోటును తగ్గిస్తుంది.

గుండె ఆరోగ్యం మెరుగు

ధ్యానం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి గుండెపై అదనపు బారం తగ్గుతుంది. ధ్యానం వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.

రోగనిరోధక శక్తిపెరుగుతుంది

నిరంతర ధ్యానం చేసే వారిలో వ్యాధినిరోధక శక్తి కణాలు చురుకుగా పనిచేస్తాయి. ధ్యానంవల్ల శరీరాన్ని ఇన్ఫెక్షన్స్ వైరస్ ల బారి నుండి రక్షిస్తుంది.

దీర్ఘకాలిక నొప్పుల నుంచి ఉపశమనం

ధ్యానం వల్ల కీళ్ల నొప్పులు మైగ్రేన్ తలనొప్పి వెన్ను నొప్పి లాంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి ధ్యానం సహజ నివారిణిగా పనిచేస్తుంది. నొప్పిని భరించే మానసిక స్థితిని ఇస్తుంది.

### తీవ్రమైన నిరాశ నివారణ

నిరంతరం ధ్యానం చేయడం వల్ల ప్రతికూల ఆలోచనలతో బాధపడే వారిలో ధ్యానం సానుకూల దృక్పథాన్ని నింపుతుంది. డిప్రెషన్ తగ్గుతుంది. మానసిక కుంగుపాటు తగ్గుతుంది.ఏకాగ్రత్త పెరుగుతుంది.

ఏకాగ్రత జ్ఞాపక శక్తి పెరుగుతుంది

ఉద్యోగులకు విద్యార్థులకు ధ్యానం ఉపయోగపడుతుంది.ఏకాగ్రత జ్ఞాపక శక్తి పెరిగి తార్కికత పరిశోధన పరిశీలన సామర్థ్యాన్ని పెంచుతుంది.

నిద్ర లేమి వారికి ధ్యానం ఒక వరం. ధ్యానం ఆలోచన రహిత స్థితికి తీసుకు వెళ్ళి హాయిగా ప్రశాంతంగా నిద్రపట్టేట్లు చేస్తుంది.

భావోద్వేగాల నియంత్రణ



చిన్న విషయాలకే కోపానికిరావడం చిరాకు పడడం ఏడవడం లాంటి భావోద్వేగాలను అదుపుచేస్తుంది . ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మనిషిలో స్థితప్రజ్ఞతతో వ్యవహరించే శక్తి పెరుగుతుంది.

### వ్యసనాల నుండి విముక్తి

ధ్యానం వల్ల ఆత్మవిశ్వాసం స్వయం నియంత్రణ శక్తి పెరుగుతుంది. ధూమపానం మద్యపానం డ్రగ్స్అబ్యూస్ మితిమీరిన డిజిటల్ ఎడిక్ట్ లాంటి చెడు అలవాట్ల నుండి బయటపడడానికి ధ్యానం మానసిక బలాన్ని ఇస్తుంది.

### ధ్యానం శాంతి

ధ్యానం శాంతి కరుణ ఐక్యత పరోపకారం సహకారం సహనం పెంచి పోషించడంలో శక్తివంతమైన సాధనం.

ధ్యానం గొప్ప ఆయుధం

సమాజంలో సామరస్యం సమరసత సంఘీభావం సమతా మమత మానవీయ విలువలపై చైతన్యం కలిగించి స్థిరమైన ప్రపంచాన్ని నిర్మించడానికి ధ్యానం గొప్ప ఆయుధం.

### గుణాత్మక మార్పులు

ధ్యానం మనిషి శారీరక మానసిక ఆరోగ్యంలో గుణాత్మక మార్పులు తెస్తుంది.

ధ్యానం వల్ల సమయ నిర్వహణ సామర్థ్యాన్ని పెంచి మనసుకు తక్షణమే శక్తిని అందిస్తుంది.

ధ్యానం మనిషిని ఆరోగ్యంగా ఉంచుతుంది. పెరుగుతున్న ఒత్తిడి ఆందోళన క్షీణిస్తున్న సంబంధాలు విశ్వాసం నమ్మకం సమాజంలో పెంచుతుంది. సామరస్యం సంపూర్ణ ఆరోగ్యాన్నిఇస్తుంది. మానసిక ఒత్తిడి తగ్గిస్తుంది. సమాజంలో క్షీణిస్తున్న మానవీయ విలువలు విశ్వాసం పరస్పర సంబంధాలను మెరుగుపరుస్తుంది. ఆధునిక సాంకేతిక సామాజిక సమస్యలకు పరిష్కారం చూపుతుంది ధ్యానం. మనసుకు స్పష్టతనిస్తుంది. భావా వేశాల నియంత్రణ జరిగి ధ్యానంతో పాటు మెరుగైన మానసిక స్థిరత్వం ఏర్పడుతుంది.

ఆధునిక ప్రపంచ సవాళ్లకు పరిష్కారం

ధ్యానం శాంతి సామరస్యం అంతరంగిక శాంతిని కలిగిస్తుంది. మనసుకు ప్రశాంతతను చేకూరుస్తుంది.ఆధునిక ప్రపంచంలో ఏర్పడుతున్న పలు సంక్షోభాలకు సవాళ్లకు పరిష్కారం చూపిస్తుంది.

ధ్యానం బిసవాళ్లకు పరిష్కారం

ధ్యానం మానసిక ఒత్తిడి హింసను తగ్గిస్తుంది. సంఘర్షణలకు పరిష్కారం చూపిస్తుంది. సమాజంలో క్షీణిస్తున్న మానవీయ విలువలు విశ్వాసం పరస్పర సంబంధాలను మెరుగు పరుస్తుంది.

ఆధునిక సాంకేతిక 'సామాజిక సమస్యలకు పరిష్కారం చూపుతుంది. ధ్యానం మనసుకు స్పష్టత భావావేశాల నియంత్రణ జరిగి ధ్యానంతో ఆటుపోట్లను తట్టుకునేశక్తిపెరుగుతుంది .

### ధ్యానం మందు

సామాజిక సామరస్యతకు ఆందోళన అదుపుకు ధ్యానము దివ్య ఔషధం. ధ్యానంతో మెరుగైన మానసిక ఆరోగ్య జీవనశైలి ఏర్పడుతుంది. సానుకూల మానసిక స్థితి ఆరోగ్యకరమైన నిద్ర శక్తినిపెంచుతుంది. చిత్తవైకల్యం తగ్గిస్తుంది. ధ్యానం ఆధునిక ప్రపంచ సవాళ్లను పరిష్కరించే ఆయుధం.

ధ్యానంమానవీయ విలువలను పెంచుతుంది

ధ్యానము మానవీయ విలువలను పెంచుతుంది. మనషుల మమనసుల్లో పేరుకుపోయిన భేద భావాలను అధిగమించి మమతా మానవత్వం శాంతి సహనం పరిమళించే విధంగా ధ్యానం ఉపయోగపడుతుంది .

### ధ్యానం సంస్కృతుల అవగాహన

ధ్యానం జాతుల మధ్య వివిధ సంస్కృతతులపట్ల అవగాహన గౌరవం దేశాల మధ్య భౌగోళిక ప్రాంతీయ సమస్యల పరిష్కారానికి జాతుల మధ్య సంస్కృతి విశ్వాసాల రక్షణ భద్రత పట్ల అవగాహన గౌరవం ఏర్పడడానికి కావలసిన సమగ్రమైన పరిష్కారాన్ని ధ్యానం చూపిస్తుంది.

### ధ్యానం పాఠ్యాంశం

నూతన విద్యావిధానంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలలో కళాశాలలో ధ్యానం యోగ ప్రాణాయామం పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి.

### మానసిక ఒత్తిడి తగ్గించాలి

విద్యార్థులకు చదువుల వల్ల కలుగుతున్న మానసిక ఒత్తిడిని తగ్గించే తక్షణ చర్యలు ప్రభుత్వం చేపట్టాలి. యువత మనోబలాన్ని ఆత్మస్థైర్యాన్ని పెంచిపోషించే అధ్యయనము అభ్యసనము ప్రతిని ప్రవేశపెట్టాలి. సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ ప్రణాళికలు అమలు చేయాలి.

### ధ్యాన కేంద్రాలు కౌన్సెలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

ధ్యానంతో హింసా రహిత సమాజ నిర్మాణంలో పౌర సమాజం వ్యాపార వర్తక సంస్థలు కార్పొరేట్ కంపెనీలు సంస్థల్లో పని చేసే ఉద్యోగులకు యోగా ధ్యానం ప్రాణాయామం ప్రాక్టీస్ చేయడానికి ధ్యాన కేంద్రాలను కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతిరోజు ఒక గంట ధ్యానం చేసే విధంగా పని గంటలు నిర్ణయించే విధి విధానాలు అమలుచేయాలి.

ధ్యానంతో సుస్థిరాభివృద్ధి లక్ష్య సాధన సమాజంలో సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ కొరకుఊతంగా నిలిచే ధ్యానాన్ని ఐరాస నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు ఉపకరించే దీర్ఘకాలిక వ్యూహాలను అమలు చేయాలి .

### ధ్యానం సామాజిక ఉద్యమం

ధార్మికసంస్థలు స్వచ్ఛంద సంస్థలు సామాజిక సేవ సంస్థలు మహిళా సంఘాలు యువత మీడియా ధ్యానం యొక్కప్రాముఖ్యతను ఒక సామాజిక ఉద్యమంగా కొనసాగించడంలో క్రియాశీల పాత్ర పోషించాలి. యోగ సాధనలో అంతర్జాతీయ గుర్తింపులో ముందున్న భారత్ ధ్యానాన్ని ప్రపంచ వ్యాప్తంగా విస్తరించడానికి మార్గదర్శిగా నిలిచి భారత్ విశ్వ గురువుగా ఎదగాలని ఆశిద్దాం.

# వార్షికోత్సవ వేడుకల కోసం ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం



జనసైన్యం సిటి

కరీంనగర్ జిల్లాలో అత్యంత ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతు, కరీంనగర్ ప్రజల ఆరాధ్య దైవం, మహిమాన్విత శక్తి స్వరూపులైన శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లతో కొలువుదీరి భక్తుల పాలిట కొంగుబంగారంగా మారిన దివ్య పుణ్యక్షేత్రం "శ్రీ మహాశక్తి దేవాలయ" షోడశ (16వ) వార్షికోత్సవ వేడుకలకు సిద్ధమైంది. ఈనెల 19 శుక్రవారం రోజున జరగనున్న వార్షికోత్సవ వేడుకల కోసం ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో అత్యంత వైభవంగా వేడుకలను, ప్రత్యేక పూజా కార్యక్రమాలను శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరగనున్నాయి.

వార్షికోత్సవ వేడుకలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు.

వార్షికోత్సవం రోజైన శుక్రవారం (జూన్ 19) నాడు ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక విశేష పూజలు, అర్చనలు, హోమాలు నిర్వహించనున్నారు.

ఇవి కార్యక్రమాలు....

ఉదయం 4:30 నిమిషాలకు జగద్గురువుల కరకమలములచే శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు, అనంతనాగేంద్ర స్వామి వారికి అత్యంత వైభవంగా అభిషేక పూజలు జరుగును.

ఉదయం 8:00 గంటలకు స్వస్తి పుణ్యాహవాచనము, గణపతి పూజ, అఖండ దీపారాధనము, సర్వతోభద్ర మండల పూజలతో పాటు లోకకల్యాణార్థం లక్ష్మీగణపతి హోమము, రుద్ర సహిత చండీ హోమము, పూర్ణాహుతి, మంత్రపుష్పం అనంతరం జగద్గురువుల అనుగ్రహ భాషణం (ఆశీర్వచనం), తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరుగును.

### త్రిశక్తుల స్వరూపం - మహిమాన్విత దివ్య క్షేత్రం "శ్రీ మహాశక్తి దేవాలయం

ఒకే దేవాలయ ప్రాంగణంలో అత్యంత శక్తివంతమైన ముగ్గురు అమ్మవార్లు త్రిశక్తి రూపంలో భక్తులకు దర్శనమిచ్చే అరుదైన పుణ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం.

శ్రీ మహాదుర్గ : భక్తులకు రక్షణను, ధైర్యాన్ని ప్రసాదించే శక్తి స్వరూపిణి.

శ్రీ మహాలక్ష్మి: అష్టైశ్వర్యాలను, కుటుంబ సౌఖ్యాన్ని, వ్యాపార వృద్ధిని ఇచ్చే లక్ష్మీదేవి.

శ్రీ మహాసరస్వతి: చదువుల తల్లి, జ్ఞానాన్ని ప్రసాదించే విద్యా స్వరూపిణి. ల ఆధ్యాత్మిక నిలయం శక్తివంతమైన పూజా విధానాలతో అలరారే ఈ ఆలయం భక్తులకు నేడు సమస్త భక్తుల పాలిట కొంగు బంగారంగా మారింది. 15 ఏళ్ల భక్తుల అచంచల విశ్వాసంతో ఈ ఆలయం కరీంనగర్ జిల్లాలోనే కాకుండా ఉత్తర తెలంగాణలోనే ఒక ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా ఎదిగింది. ఇక్కడి అమ్మవారిని దర్శించుకుని మనసారా మొక్కుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని, ముఖ్యంగా వ్యాపార వృద్ధి, చదువు, కుటుంబ సౌఖ్యం కలుగుతాయని భక్తుల బలమైన నమ్మకం. అమ్మవారి ఆశీస్సులతో భక్తుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న క్షేత్రంగా శ్రీ మహాశక్తి దేవాలయం ప్రసిద్ధి చెందింది.

ముఖ్యంగా దేవాలయంలో కన్నుల పండుగగా అనేక ప్రధాన ఉత్సవాలు, పండుగ వేళల్లో ఆలయంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగుతాయి. ప్రధానంగా దసరా నవరాత్రి ఉత్సవాలు ఇక్కడ అత్యంత వైభవంగా జరుగుతాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని రోజుకో అవతారంలో అలంకరిస్తారు. ఈ సమయంలో ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మ సంబరాలు, అన్నదానాలు భారీ ఎత్తున దాండియా నృత్యాలు ఘనంగా ప్రతిఏటా నిర్వహిస్తారు. అలాగే విజయదశమి సమయంలో ఇక్కడ భవానీ మాల ధరించిన దీక్షాపరుల కోలాహలం ఎక్కువగా ఉంటుంది. విజయవాడ తర్వాత అదే స్థాయిలో భవాని మాల ధారులకు శ్రీ మహాశక్తి దేవాలయం ఆధ్యాత్మిక కేంద్ర బిందువుగా మారింది అనడంలో అతిశయోక్తి లేదు. ప్రతి ఏటా వేలాదిమంది దీక్షపరులు ఇక్కడ భవాని మాల ధారణ చేస్తున్నారు. ప్రముఖ రాజకీయ, సామాజిక నాయకులు సైతం ఇక్కడ దీక్షలు చేపట్టడం విశేషం.

శ్రీ మహాశక్తి దేవాలయంలో నిర్వహించే విశిష్ట పూజలు, భక్తి ప్రపత్తులకు నిలయం

విశేష పూజలకు, పర్వదినాలఆధ్యాత్మికతకు, భక్తికి చిరునామాగా నిలుస్తున్న శ్రీ మహాశక్తి దేవాలయం భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతోంది. అమ్మవారి అనుగ్రహం కోసం భక్తులు ప్రతిరోజూ అశేష సంఖ్యలో తరలివచ్చే ఈ క్షేత్రంలో, విశేష పర్వదినాల్లో నిర్వహించే పూజా కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

### ఉగాది

తెలుగువారి నూతన సంవత్సర మైనటువంటి ఉగాది పర్వదినాన అమ్మవార్లను దర్శించుకోవడానికి భక్తులు భారీగా తరలి వస్తుంటారు. దేవాలయంలో సాయంత్రం జరిగే పంచాంగ శ్రవణం కార్యక్రమంలో పాల్గొని భక్తులు తమ యొక్క గ్రహస్థితి, రాశి ఫలాలను తెలుసుకుంటారు.

### శ్రీ సీతారాముల కళ్యాణం

శ్రీరామనవమి నాడు దేవాలయంలో జరిపించే సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా జరుగుతుంది. కళ్యాణంలో జరిగే ప్రతి ఒక్క క్రతువు ఒక్కొక్కటిగా వివరించుకుంటూ జరపడం ఇక్కడ ఆనవాయితీ. ఇది భక్తులకు ఆధ్యాత్మికానందాన్ని ఇస్తుంది.

### వసంత పంచమి

చిన్నారుల అక్షరాభ్యాస దివ్య క్షేత్రంగా జరిగే ముఖ్యమైన వేడుకలకు ఇక్కడ ఎంతో విశిష్టత ఉంది. ఇక్కడ కొలువుదీరిన శ్రీ మహాసరస్వతి విద్యా ప్రదాయిని.

బాసర సరస్వతీ క్షేత్రం తర్వాత అక్షరాభ్యాసానికి అంతటి విశిష్టత, ప్రాముఖ్యత కలిగిన ఏకైక క్షేత్రంగా శ్రీ మహాశక్తి దేవాలయం మారింది. ముఖ్యంగా వసంత పంచమి రోజున వేలాదిమంది చిన్నారులు ఇక్కడ పుస్తక పూజలు, అక్షరాభ్యాసం చేసుకుంటారు. జ్ఞానాన్ని ప్రసాదించే అమ్మవారి సన్నిధిలో తమ పిల్లల విద్యాభ్యాసాన్ని ప్రారంభించడం శుభప్రదమని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

### మహాశివరాత్రి

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సాయంత్రం దేవాలయంలో లింగార్చన మరియు రుద్రాభిషేక పూజలు భక్తులచే స్వయంగా జరిపించబడును. కేవలం వేములవాడలో జరిగే లింగార్చన పూజలు ఆ తర్వాత మహాశక్తి దేవాలయంలో భక్తుల నడుమ ఘనంగా జరిపించబడును.

### సంకటహర చతుర్థి

ప్రతి నెల వచ్చే సంకష్ట చతుర్దశి నాడు గణపతిని ప్రత్యేకంగా పూజిస్తారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరునికి హోమం, అభిషేకాలు, విశేష పూజలు శ్రీ మహాశక్తి దేవాలయంలో ఘనంగా నిర్వహిస్తారం. అన్నప్రసాద వితరణ కూడా జరుగుతుంది.సంకష్ట చతుర్దశి రోజున జరిగే పూజా కార్యక్రమాల్లో పాల్గొనే సమస్త భక్తులు కోరికలు నెరవేరుతాయని, కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరుస్తాయని ప్రగాఢ విశ్వాసం.

### శ్రావణ మాస ప్రత్యేక పూజలు

స్త్రీ సౌభాగ్యానికి, సకల శుభాలకు సంకేతం శ్రావణ మాసం. ఈ మాసంలో అమ్మవారికి నిర్వహించే కుంకుమార్చనలు, వరలక్ష్మీ వ్రతాలు ఎంతో విశేషమైనవి. మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొనే ఈ పూజలు అమ్మవారి అనుగ్రహాన్ని ప్రసాదిస్తాయనీ మహిళా భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తుంటారు.

### దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

అమ్మవారి ప్రధాన పండుగ అయిన శరన్నవరాత్రి ఉత్సవాలు ఇక్కడ అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. దేవాలయం ను 9 రోజులు పాటు వివిద పూల అలంకారం లతో , ఆకర్షణీయ మైన విద్యుత్ దీపాల తో ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతుంది. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని వివిధ అలంకారాలలో దర్శించుకోవడం, చండీ హోమం వంటి విశేష పూజలు చేయడం ద్వారా దుష్టశక్తులు నశించి, విజయం చేకూరుతుందని భక్తుల నమ్మకం.

### వినాయక నవరాత్రులు:

9 రోజుల పాటు గణనాథుని ప్రత్యేక పూజలతో దేవాలయం భక్తిభావంతో అలరారుతుంది. ఈ నవరాత్రుల్లో ప్రతిరోజు ఉదయం నిర్వహించే గణపతి హోమానికి భక్తులు అ శేష సంఖ్యలో తరలివచ్చి గణనాథుని పూజించుకోవడం ఆనవాయితీ.

### దీపావళి

దీపాల వెలుగులతో అమ్మవారిని ఆరాధించే ఈ పర్వదినం, అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదిస్తుందని ప్రతీతి. ప్రతి దీపావళికి లక్ష్మీ కుబేర పూజ, అమ్మవార్లకు సుగంధద్రవ్యాభిషేకములు, ప్రత్యేక అలంకరణ జరుగును.

తులసి కళ్యాణం మరియు అయ్యప్ప స్వామి పడిపూజ

ప్రతి ఏడు కార్తీక మార్గశిర మాసాలలో దేవాలయంలో శ్రీ తులసీ దామోదర కళ్యాణం మరియు అయ్యప్ప స్వామి పడిపూజను నిర్వహించడం జరుగుతుంది. సాధారణ భక్తులే కాకుండా ఎంతోమంది అయ్యప్ప స్వామి దీక్షాపరులు ఈ పూజలో పాల్గొని తరిస్తారు. కార్తీక పౌర్ణమి రోజున సామూహిక రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలను కూడా జరుపుకుంటారు.

### మార్గశిర మాసం - ధనుర్మాసం

సంక్రాంతి సమయంలో వచ్చే ఈ మాసాలలో దేవాలయంలో గోదా కళ్యాణం నిర్వహించడం, ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం కల్పించడం జరుగుతుంది.

### రుద్ర సహిత చండీ హోమం

ప్రతినెల బహుళ అష్టమి రోజున దేవాలయంలో రుద్ర సహిత చండీ హోమము ఘనంగా, వేదోక్తంగా జరుగును. అమ్మవార్లకు ప్రత్యేకంగా సంబంధించినటువంటి ఈ చండీ హోమం ద్వారా భక్తులు శత్రు విజయం, సకల సమస్యల నివారణ, ఐశ్వర్య ప్రాప్తి, సర్వ పాపహరణంగా భావిస్తారు.

### నాగులపంచమి,చవితి

ప్రతి మనిషి తన జీవితా కాలంలో వివిధ రకములైనటువంటి గ్రహ దోషాలు లేదా సమస్యలను ఎదుర్కోక తప్పదు. ముఖ్యంగా అంగారక, రాహు, కేతు గ్రహాలు అనుకూలంగా లేనప్పుడు నాగేంద్రుని పూజించడం వల్ల దోశాలు పోతాయని భక్తుల నమ్మకం.ఇక్కడ నాగులపంచమి,చవిత పర్వదినం రోజున మహిళలు నాగేంద్రునికి అభిషేక పూజలు చేయడం వల్ల తమకు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు కలుగుతాయని నమ్మకం ...

ఇలా దేవాలయంలో ప్రతి నెల, ప్రతి ఏటా నిర్వహించే వేడుకలు పర్వదినాల్లో కోరికలను తీర్చే శ్రీ మహాశక్తిని దర్శించుకుని, విశేష పూజలలో పాల్గొని అమ్మవారి పరిపూర్ణ అనుగ్రహాన్ని భక్తులు పొందుతుంటారు.

ఈనెల 19, శుక్రవారం రోజున జరిగే ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో, పూజా కార్యక్రమాలలో కూడా హిందూ బంధువులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని, త్రిశక్తి స్వరూపులైన శ్రీ మహాశక్తి దేవాలయ అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.